VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టరునెం. 193

# విశాలాంధ్ర

సంపుటి 8 ] విజయవాడ • 22 జూలై 1959 • బుధవారం [ సంచిక 103

## సామర్లకోటలో జయప్రదంగా సమ్మెలు, హర్తాళ్

సామర్లకోట, జూలై 21

సామర్లకోటలో కేరళ దినోత్సవం జయప్రదంగా జరిగింది పండదార ఫ్యాక్టరీ, పెంకుల ఫ్యాక్టరీ, ఎముకల పొడిమిల్లుల కార్మికులు, స్వయపాయి కార్మికులు, రజక సంఘం సభ్యులు, విద్యార్థులు, చిల్లర వర్తకులు కాయగూరల వర్తకులు, మత్స్య కార్మికులు, సిగరెట్ కార్మికులు, మునిసిపల్ కార్మికులు, చేనేత కార్మికులు మొదలయినవారంతా నేడు హర్తాల్ చేశారు. (వి వి)

## మదురైమిల్లు వివాదంపై అంగీకారం

మద్రాసు, జూలై 21

మదురై బట్టలమిల్లుల యజమానులూ, కార్మికులూ ఏర్పడిన వివాదం సందర్భంలో వివిధ ట్రేడుయూనియన్ సంస్థల ప్రతినిధులకూ నేడు అంగీకారం కుదిరిందని, ఒడంబడికపై ఇరుపక్షాలవారూ సంతకాలు చేసినట్లు కార్మిక మంత్రి ప్రకటించారు

ఈ ఒడంబడికలో ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు అనుబంధసంస్థగా ఉన్న యూనియన్ ప్రతినిధులు చేరలేదు

# కేరళ ప్రభుత్వానికి అండగా, గుంటూరు, ఏలూరు, నెల్లూర్లలో సమ్మె

## కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోరాదని పలుప్రాంతాలనుండి రాష్ట్రపతికి విజ్ఞప్తులు

## రాష్ట్రపతికి కేరళ కాంగ్రెసు సమర్పించిన మెమొరాండం

### కొత్త విషయాలేమీ లేవని నంబూద్రిపాద్ ప్రకటన

తిరువనంతపురం, జూలై 20

భారత రాష్ట్రపతికి కేరళ కాంగ్రెసు కమిటీ సమర్పించిన మెమోరాండంలో కొత్తవిషయాలు ఇంచుమించు ఏమీ లేవనీ, ఆ మెమోరాండంలో గల 33 ఆరోపణలకు మేము గతంలో ఇచ్చిన జవాబులనే తిరిగి ఒక క్రమపద్ధతిలో పెట్టి రెండురోజుల్లో జవాబు ఇస్తామనీ కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు వ్యాఖ్యానించారు

భారత రాష్ట్రపతికి కేరళ కాంగ్రెసు కమిటీ సమర్పించిన మెమోరాండంలో కొత్తవిషయాలు ఇంచుమించు ఏమీ లేవనీ, ఆ మెమోరాండంలో గల 33 ఆరోపణలకు మేము గతంలో ఇచ్చిన జవాబులనే తిరిగి ఒక క్రమపద్ధతిలో పెట్టి రెండురోజుల్లో జవాబు ఇస్తామనీ కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు వ్యాఖ్యానించారు.

ప్రస్తుత మెమోరాండంలో చేసిన ఆరోపణలనే ఇంచుమించుగా దాదాపు సంవత్సరంక్రితం దేశీయులనీ, జాతికి కానుక సమాధానం యిచ్చామనీ నంబూద్రిపాద్ అన్నారు అయితే కొనిచ్చిన సమాధానాలకు, కేరళ కాంగ్రెసు నాయకులుగానీ, అఖిలభారత కాంగ్రెసు కమిటీగానీ ఎందుకు తిరిగి ఇంతవరకూ సమాధానమివ్వలేక పోయారని శ్రీ నంబూద్రిపాద్ ప్రశ్నించారు

ఉద్యమ సంయుక్త కార్యాచరణ కమిటివారు జూలైలో ప్రచురించిన 37 హంగాల ఛార్జిషీటు కూ, ఇప్పుడు కేరళ కాంగ్రెసు ప్రచురించిన మెమోరాండానికీ ముఖ్యమైన భేదాలున్నాయి ఆ ఛార్జిషీటులో గల కొన్ని హంగాలు ఇందులో లేవని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

ఛార్జిషీటులో, ప్రస్తుత ప్రభుత్వం అంటే చేజడంటలన రాష్ట్రపాలనా భారీ అయిపోయిందని ఉన్నది కాని ఆ హంగు కాంగ్రెసు వారిచ్చిన ప్రస్తుత మెమోరాండంలో లేదు పంచవర్ష ప్రణాళిక అభివృద్ధికరంగా సాగడంలేదనీ, ప్రణాళికలో కేటాయించిన నిధులన్నీ మురిగిపోయాయనీ ఆ ఛార్జిషీటులో ఉన్నది కాని ఈ హంగు ఈ మెమోరాండంలో లేదు విద్యాసంస్థల్లో స్త్రీవేటు మేనేజిమెంట్లు కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రభుత్వం చట్టాలనూ, నిబంధనలనూ చేస్తున్నదనీ ఆ ఛార్జిషీటులో ఉన్నది కాని ఈ హంగు, ఈ మెమోరాండంలో లేదు ఆ ఛార్జిషీటులో ప్రభుత్వం స్పెషల్ పోలీసు రిక్రూట్ చేసుకుంటే విషయం కూడ ఉన్నది ఇవన్నీ ఈ మెమోరాండంలో లేవని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

ఛార్జిషీటులున్నూ, మెమోరాండానికి గల లేదాలను ఎత్తిచూపి విశ్లేషించి, రెండూ ఒకే మాదిరిగానే ఉన్నాయని అంగీకరించవచ్చునని తుందాం ఆ ఛార్జిషీటు ప్రచురింపుడినపుడు, అందులో వున్న హంగాలు పడిపడే ఆరోపించబడుతున్నవే నీ, జాతికి కలపడే తాము సమాధానం చెప్పామనీ, ఈ కొత్త మెమోరాండం కూడ ఛార్జిషీటుకన్నా అదనంగా కొత్తదేమీ కాదని చెప్పడానికి తనకు విచారంగా ఉందనీ శ్రీనంబూద్రిపాద్ అన్నారు

## కేరళ పరిస్థితిపై త్వరలో కేంద్రం నిర్ణయమా ?

న్యూఢిల్లీ, జూలై 20

ఆగస్టు 8 వ పార్లమెంటు సమావేశం అయ్యేవరకూ ఆగకుండా తక్షణే కేరళ పరిస్థితిపై కేంద్రప్రభుత్వం ఈ సెలాఖరులోగానే తుదినిర్ణయాన్ని తీసుకోవచ్చునని, ఢిల్లీ రాజకీయవర్గాల భావిస్తున్నట్లు పి టి ఐ విశేషం వ్రాస్తున్నారు

నిన్నటి ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ఢిల్లీ వచ్చి, రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాదుకు కేరళలోని పరిస్థితి గురించి తన అభిప్రాయాలను చెప్పారు తాను కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌తో మాట్లాడినపుడు, కేరళ పరిస్థితికి పరిష్కారమార్గం మధ్యకాలపు ఎన్నికలేనని చెప్పానీ, అందుకు శ్రీ నంబూద్రిపాద్ మాట ఏమీ యివ్వకపోయినా, తన మాటను మర్యాదాపూర్వకంగానే జాగ్రత్తగా శ్రీ నెహ్రూ వారికి చెప్పారు

పార్లమెంటు సమావేశం అయ్యేముందుగానే కేంద్ర ప్రభుత్వం కేరళ పరిస్థితినిగురించి నిర్ణయం తీసుకోవచ్చును

ఈ వారాంతంలోగా, కేరళ ప్రభుత్వంపై చేసిన వివిధ ఆరోపణలగురించి హోం మంత్రి అభిప్రాయాలూ కూడ తయారవుతాయి వీటిల్లో కొన్ని విషయాలపై కేరళ, కేంద్ర ప్రభుత్వాలకు ఉత్తరప్రత్యుత్తరాలు జరిగినవి. రాష్ట్రపతికి గవర్నరు మంచే పదిహేనురోజుల నివేదికద్వారా కేరళ పరిస్థితినిగురించి రాష్ట్రపతికి తెలుస్తూనే ఉన్నది

## ప్రజాతంత్ర పద్ధతిలోనే కేరళ ప్రభుత్వ నడక

### తిరుచునాపల్లి సభలో శ్రీమతి గౌరి ప్రసంగం

తిరుచునాపల్లి, జూలై 20

కామరాజ్ పాలన సాగించిన కాలంలో కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గం ప్రజాతంత్ర పద్ధతిని మాటికి మాటికి పాటించినదనీ, రాజ్యాంగానికి లోబడే వ్యవహరించినదనీ నేడిక్కడ కేరళ రెవిన్యూశాఖ మంత్రి శ్రీమతి కె ఆర్ గౌరి అన్నారు

నేడిక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో శ్రీమతి గౌరి ప్రసంగించారు

ఈ పరిస్థితులలో ప్రజాస్వామ్యం పేరిట కేరళ మంత్రివర్గాన్ని రాజీనామా యించి తిరిగి ఎన్నికలు జరపమని కోరడం ఏమి సబబని ఆమె ప్రశ్నించారు.

రాజ్యాంగం నిర్దేశించిన విధంగా కమ్యూనిస్టు మంత్రివర్గం అయిదేండ్ల పరిపాలనను పూర్తిచేయడానికి కృతనిశ్చయమై వున్నదని ఆమె స్పష్టం చేశారు

ప్రస్తుతమున్న ఆందోళన కొనసాగినంతకాలం ఇటీవల జరిగిన శాంతులపైనా మా న్యాయవిచారణను జరిపించడలచలేదని కూడా ఆమె తెలియజేశారు

మద్రాసు శాసనసభా కమ్యూనిస్టు పార్టీ నాయకుడైన శ్రీ యం కళ్యాణసుందరం సభకు అధ్యక్షత వహించారు

ఆ సభన ప్రసంగిస్తూ కేరళ ప్రభుత్వం డిటెన్షన్ చట్టాన్ని ఉపయోగించలేదు బహుశా లోద్దో కాలంలో వలె ఇప్పుడు సాగుతున్న అక్రమ ఆందోళనను తుదముట్టించగలిగి వుండేదని తెలియజేశారు అయితే కేరళ ప్రభుత్వం సాధ్యమైనంతవరకూ నిర్బంధ విధానాన్ని అనుసరించదలచుకోలేదన్నారు

## తిన్నవెల్లిలో శ్రీమతి గౌరి ప్రసంగం

తిన్నవెల్లి, జూలై 20

ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెసు ప్రభుత్వాలు కరాచీ తీర్మానాన్ని అమలు పరచ నిరాకరించుటే, కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం భూసంస్కరణల చట్టాన్ని చేసిందనీ నేడు ఇక్కడ జరిగిన బహిరంగ సభలో, కేరళ రెవిన్యూ మంత్రి శ్రీమతి కె ఆర్ గౌరి ప్రసంగించారు

ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతనూ, వేతనాల భద్రతనూ కేరళ ప్రభుత్వం కల్పించిందనీ ఉపాధ్యాయుల హక్కులనూ, విద్యార్థుల హక్కులనూ ఒకే విధంగా కాపాడిందనీ ఆమె చెప్పారు

కేరళ ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలన్నది మనకోరాయిస్తే, ప్రతిపక్షాల కోర్కె లేమిటో స్పష్టంగా లేదని ఆమె చెప్పారు

కేరళలో అధిక సంఖ్యా కలిగినది కమ్యూనిస్టు పార్టీయేనని, అందువల్లనే ఆ ప్రభుత్వం పరిపాలిస్తోందనీ ఈ ప్రభుత్వమే కేరళలో సుస్థిరతను సెలకల్పించిందనీ ఆమె చెప్పారు

కేంద్ర ప్రభుత్వం కేరళకు కలసినంత సేరం కమ్యూనిస్టు ప్రభుత్వం ఏం చేసింది? ఇదే పరిస్థితుల్లో, ఇతర రాష్ట్రాల్లో తమ ప్రభుత్వాలను రాజీనామా చేయమని కాంగ్రెసువారు కోరగలారా? భూసంస్కరణల బిల్లునూ, విద్యార్థులకూ, ఉపాధ్యాయులకూ హక్కులను కలుగచేసిన విద్యాబిల్లునూ, పంచాయితీలకు విస్తృతాధికారాలు నిచ్చి ప్రజలకు జిల్లా కౌన్సిళ్ళనూ, అన్ని కమిటీల్లోనూ ప్రాతినిధ్యం ఇచ్చేబిల్లును కమ్యూనిస్టు ప్రభుత్వం చేసింది ఇవన్నీ చేసినందుకేనా కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రాజీనామా యివ్వమనడం? అని ఆమె ప్రశ్నించారు

సభానంతరం, కేరళ ప్రభుత్వాన్ని బలపరుస్తూ, కేరళలో కేంద్రంజోక్యం కలుగచేసుకోనకూడదని కోరుతూ ఒక తీర్మానం చేశారు

బొంబాయి - మైసూరు సరిహద్దు తగాదా విషయమై ముఖ్యమంత్రి చావన్ తీసుకున్న చర్యలను మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అభినందించింది

## నేపాల్ పార్లమెంటు

ఖట్మాండు, జూలై 20

నేపాల్ మహాసభ (ఎగువసభ) అధ్యక్షునిగా స్వతంత్రఅభ్యర్థి దాంబర్ బహదూర్ సింగ్‌ను వీరగ్రీవంగా ఎన్నుకున్నారు నేపాల్ మహారాజు మామిటేట్ చేసిన 18 మంది సభ్యులలో శ్రీ సింగ్ ఒకరు శ్రీ సింగ్ లక్నోలో విద్య నభ్యసించారు

## గుంటూరుపట్టణంలో మొత్తం ఇరవై ఏడు వేల మంది సమ్మెలో పాల్గొన్నట్లు వార్తలు

గుంటూరు, జూలై 21

ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ గుంటూరు శాఖ, పట్టణకమ్యూనిస్టుకమిటీలు పిలుపునందుకొని కేరళ ప్రభుత్వానికి అండగా నేడు గుంటూరులో దాదాపు 27 వేల మంది కార్మికులు సమ్మెచేశారు.

పట్టణంలో సుమారు పందొమ్మిదిన్నర కంపెనీలు వున్నాయి. ఇందులో పనిచేసే 20 వేల మంది కార్మికులు నేడు సమ్మెలో పాల్గొన్నారు

అలాగే జాట్ మిల్లు కార్మికులు 1500 మంది, మునిసిపల్ కార్మికులు 600 మంది, రిక్షా కార్మికులు 1500 మంది, ఆయిల్ మిల్స్ కార్మికులు 800 మంది, రైస్‌మిల్ కార్మికులు 500 మంది, హోటాను కార్మికులు 2,000 మంది, హేమలతా టెక్స్‌టైల్ కార్మికులు 700 మంది సమ్మె చేస్తున్నారు

కేవలం టుబాకో కంపెనీ కార్మికులూ మాత్రం కొద్దిమంది మాత్రమే పనిలో ప్రవేశించారు

ఇక్కడ తొమ్మిది రైస్ మిల్లులు వున్నాయి అందులో శ్రీ తెల్లాకుల జాలయ్యగారిది ఒకటి. ఆ మిల్లులో ఉదయం 8½ గంటలవరకే పనిజరిగింది తరువాత కార్మికుల ఆందోళనపై మూసివేశారు

రిక్షా యజమానులుకూడ సమ్మెకు తోడ్పడ్డారు.

### "కేరళ అమరజ్యోతి"

మొన్న ఉదయం వంద సైకిళ్ళతో పట్టణంలో ఊరేగింపు జరిగింది రాత్రి 8 గంటలకు "కేరళ అమరజ్యోతి"ని వెలిగించి, ఒక బండిపై అలంకరించారు వ్యాండు మేళాలతో వేయి మంది కార్మికులు ఊరేగింపు చేశారు

## ఏలూరులో సమ్మె

ఏలూరు, జూలై 21

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని బలపరుస్తూ ఏలూరు కార్మికులంతా నేడు సమ్మె చేశారు జాట్ లేబర్, ఫ్యాక్టరీ, మునిసిపల్, రిక్షా, ట్రేడ్ వర్కర్స్ యూనియన్లు, బీడీ, చుట్టల పనివారల సంఘం, తివాసీ కార్మిక సంఘం, రంపపు మిల్లు కార్మిక సంఘం, బంగారపు పనివారల సంఘం, తోళ్ళ కార్మికుల సంఘం, చేనేత సంఘం సమ్మెలో పాల్గొన్నాయి

కూడా కదలలేదు ఎద్దు బళ్లు బస్సులూ కూడా నిలిచిపోయాయి నెల్లూరునుండి వెళ్ళే ఒక్కబస్సు కూడా కదలలేదు జిల్లా అంతటా బస్ రవాణా బంద్ అయినట్లు వార్తలు వచ్చాయి కాఫీ హోటళ్ళు, టీ పాములు, మూసివేశారు జనసంఘం, హిందూమహాసభ, కాంగ్రెస్ పక్షాలకు చెందినకొద్దిపాములు మాత్రమే తెరిచారు టోకు దుకాణాలు చిల్లర దుకాణాలు కూడా మూసివేశారు వి ఆర్ కాలేజీ మినహా మిగిలిన అన్ని విద్యాలయాలను మూసివేశారు

వి ఆర్ కాలేజీ పద్దెనిమిదిన్నర హర్తాల్‌ను బలపరచేవారిని తొక్కుతూటూ కొంతమంది విద్యార్థులు లోనికి వెళ్ళారు అంతకు పోలీసులు వచ్చి జనాన్ని చెదరగొట్టారు.

పట్టణంలోని అన్ని ముఖ్య స్థలాల్లోనూ పోలీసులను కాపలాపెట్టారు

## ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం

### జూలై 26 వ తేదీ

హైదరాబాద్, జూలై 20

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సమావేశం 1959 జూలై 26 నుండి 28 వ తేదీవరకు, హైదరాబాద్‌లో పార్టీకార్యాలయంలో జరుగుతుంది సమావేశం 26 వ తేదీ ఉదయం ప్రారంభమౌతుంది కార్యవర్గ సభ్యులందరూ 25 వ తేదీ సాయంత్రానికి హైదరాబాద్ చేరుకోవాలని రాష్ట్రపార్టీ కార్యాలయంవారు ప్రకటిస్తున్నారు

కలకత్తాకు పదిమైళ్ళ దూరంలో రిషారా, బకస్పుతిఫ్యాక్టరీలో ప్రేలుడు సంభవించింది అందులో ఒకరు చనిపోయారు పదిమంది గాయపడ్డారు.

* * *

ఈ నెల 11 వ తేదీ మెంగళూరులోని కోయంబత్తూరు జిల్లాలో 75 దాకా డిపోలు పెట్టారు.

## కేరళ వారోత్సవం

## కొంకుదురులో రెండువేల మందితో ఊరేగింపు, సభ

కొంకుదురు, జూలై 21

కేరళలో కేంద్రప్రభుత్వం జోక్యం కల్పించుకోరాదని నిరాదాలిస్తూ కార్యక్రమాన్నిదాదాపు జిల్లా కొంకుదురు గ్రామ కమ్యూనిస్టుకమిటీ ఆధ్వర్యాన ఈనెల 19 వ తేదీ ఉదయం రెండువేలమంది ఊరేగింపు చేశారు ఊరేగింపు మందు భాగంలో శ్రీ వీరరాఘవేశ్వరి రైస్‌మిల్ ప్రాంగణంలో శ్రీ చిన్నం వీరారెడ్డి, డాక్టరు తాడి ధర్మారెడ్డి, కొప్పూరి వీరరాఘవరెడ్డి మొదలైన కమ్యూనిస్టు నాయకులు, అభిమానులు నడిచారు పండలపాక లేబరు యూనియన్ సభ్యులుకూడ ఇందులోపాల్గొన్నారు

ఊరేగింపు అనంతరం గ్రామదేవాలయము ఎదుటవున్న మైదానంలో బహిరంగసభ జరిగింది శ్రీ చిన్నం వీరారెడ్డిగారు అధ్యక్షత వహించారు డాక్టరు తాడి ధర్మారెడ్డిగారు ఉపన్యసించారు

రాజ్యాంగబద్ధంగా పని చేస్తున్న కేరళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటిచర్యలు తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ తీర్మానించారు

## తణుకు న్యాయవాదుల వినతి

తణుకు, జూలై 21

కేరళలో కేంద్రప్రభుత్వం జోక్యం కల్పించుకొనే సమస్యేలేదని స్పష్టంగా ప్రకటించాలని పశ్చిమ గోదావరిజిల్లా తణుకు పట్టణ న్యాయవాదులు 12 మంది ప్రధాని నెహ్రూకు ఒక వినతి పత్రం పంపించారు

వినతిపత్రంపై సంతకాలు చేసిన వారు శ్రీయుతులు వి విశ్వేశ్వరరావు, ఇ సత్యనారాయణ, ఎస్ ప్రభాకరరావు, కె భీమరాజు, ఎస్ చిన్నవీరిరెడ్డి, ఆర్ ప్రభాకరరావు, సి రామస్వామిశర్మ, వై రాజగోపాలరావు, పి ఎస్ రామరాజు, పి రామకృష్ణరాజు, బి ఎస్ ఆర్ ఆంజనేయులు, జి ఆదినారాయణ

## వేబూరులో ఊరేగింపు

చిలకలూరిపేట, జూలై 21

కేరళలో కేంద్రం జోక్యం చేసుకో

## గుంటూరులో నిషిద్ధ ఆయుధాల తయారీకి, పశ్చిమ జర్మనీకి అనుమతి

లండన్, జూలై 20

పశ్చిమ జర్మనీకి అణ్వస్త్రాలను తయారు చేసుకోటానికి అనుమతిని ఎప్పటికీ ఇవ్వము అని బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపమంత్రి జేమ్స్ ఆరమ్‌స్ట్రాంగ్ నేడు కామన్స్ సభలో ఒక హామీని ప్రకటించారు

రెండవ ప్రపంచ యుద్ధానంతరం పశ్చిమజర్మనీలో ఇంతవరకు నిషిద్ధములయిన కొన్ని ఆయుధాలను తయారు చేసుకోడానికి ఇప్పుడు అక్కడివారికి అనుమతినిస్తూ వెనుకటి బ్రసెల్స్ ఒడంబడికలో సవరణలు చేశారు

దీనినిగురించి నేడు కామన్సుసభలో ప్రశ్నలవర్షం కురిసింది. వాటికి జవాబిస్తూ మంత్రి పైవిధంగా హామీయిచ్చారు.

### జెనీవా చర్చల్లో పశ్చిమ రాజ్యాల ధోరణి

జెనీవా, జూలై 20

జర్మనీ సమస్యను సామరస్యంగా పరిష్కరించి, జర్మనీ ఏకీకరణకై 18 మాసాల్లో ఒక పథకాన్ని రూపొందించుకుని ఉభయ జర్మనీల సమాన ప్రాతినిధ్యంలో అఖిలజర్మనీ కమిటీ కొనసాగానని ఏర్పరచాలని సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీగ్రోమికో చేసిన ప్రతిపాదనను పశ్చిమ రాజ్యాల మంత్రులు నేడు పూర్తిగా నిరాకరించారు.

జెనీవాలో అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు నేడు జరిపిన బహిరంగ సమావేశంలో అమెరికా విదేశాంగ మంత్రి క్రిస్టియన్ హెర్టర్ చేసిన ప్రసంగంలో ఈ నిరాకరణ వ్యక్తమయింది

సోవియట్ ప్రతిపాదనను నిరాకరిస్తూ హెర్టర్ ఒక ఎదురు సూచన చేశారు ప్రస్తుత విదేశాంగ మంత్రుల సమావేశాన్నే, జర్మనీ సమస్యలను పరిష్కారమార్గాలను అన్వేషించేందుకు ఇంచుమించు అవుతారని విషయజ్ఞులు అనుకుంటున్నారు

ఒక శాశ్వత సంఘంగా ఏర్పాటు చేయాలన్నది ఈ ఎదురు సూచన

బ్రిటిష్ విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్, ఫ్రెంచి విదేశాంగమంత్రి మాంచార్వెల్ల ఈ సూచనను గట్టిగా బలపరిచారు

జర్మనీ సమస్యల పరిష్కారాన్ని గురించే కాకుండా, ఉభయజర్మనీల మధ్య సంబంధాలను అభివృద్ధి చేసే మార్గాలను గురించి కూడా ఈ విదేశాంగ మంత్రుల శాశ్వత సభ ఆలోచించగలదని హెర్టర్ వివరించారు

జర్మనీకారితో నిమిత్తం లేకుండా జర్మన్ సమస్యలను పరిష్కరించకూడదే ఈ ప్రతిపాదనను సోవియట్ విదేశాంగ మంత్రి ఖండితంగా నిరాకరించారు

### విందులో సంభాషణలు

ఈ వేళ బహిరంగ సమావేశానంతరం సోవియట్ లాయిడ్ విడిదిలో సమావేశమయిన విదేశాంగమంత్రులు ఈ విందారగించారు ఆ విందు సందర్భంలోనే మంత్రులు జరాంతిక సంభాషణలను కొనసాగించారు.

## బ్రిటిష్ మంత్రివర్గ సమావేశం

లండన్, జూలై 20

తలనిరతలంపుగా బ్రిటిష్ మంత్రివర్గం నేడు ప్రధాని కార్యాలయంలో సమావేశమయింది మధ్యాఫ్రికాలోని న్యాసాలాండ్ మొదలయిన బ్రిటిష్ వలసదేశాల పరిస్థితిని గురించి చర్చించారని తెలుస్తోంది

ఇటీవల న్యాసాలాండ్‌లో జరిగిన సంఘటనలను గురించీ, ఆపందర్భంలో అక్కడి బ్రిటిష్ వలస అధికారులు అనుసరించిన నిర్బంధ చర్యలను గురించీ, బ్రిటన్‌లోనే తీవ్రమయిన ఆ దోషన జయలు చేరింది. దాని ఫలితంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ సంఘం నివేదిక ఇప్పుడు మంత్రివర్గం ఎదుట ఉన్నది ఈ నివేదికదృష్ట్యా లెన్నాక్స్ బోయ్డు మంత్రివర్గపు తీవ్ర విమర్శకు అవుతారని విషయజ్ఞులు అనుకుంటున్నారు

## 38 మున్సిపాలిటీలకు సెప్టెంబరులో ఎన్నికలు

### ఆంధ్రప్రాంతంలో 29, తెలంగాణాప్రాంతంలో 9

హైదరాబాద్, జూలై 20

వచ్చే సెప్టెంబరులో ఆంధ్రప్రదేశ్‌లోని 38 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగవలసి ఉంది ఇందులో 29 ఆంధ్రప్రాంతంలోను, 9 తెలంగాణా ప్రాంతంలోనూ ఉన్నాయి

ఈ అన్ని మున్సిపాలిటీలకు అసలు ఈ నెలలోనే ఎన్నికలు జరుగవలసి ఉన్నాయి కాని సెప్టెంబరు నెలాఖరు వరకు ప్రభుత్వం తమున్సిపల్ కౌన్సిళ్ళ గడువును పెంచింది

ఆంధ్ర ప్రాంతంలో ఇప్పుడు ఎన్నికలు జరిగే మునిసిపాలిటీలు ఇవి కర్నూలు, ఆదోని, నంద్యాల, అనంతపూర్, గుంటకల్లు, తాడిపత్రి, హిందూపూర్, కడప, ప్రొద్దుటూరు, చిత్తూరు, నెల్లూరు, గూడూరు, ఒంగోలు, బాపట్ల, నర్సారావుపేట, బందరు, గుడివాడ, ఏలూరు, భీమవరం, పాలకొల్లు, కాకినాడ రాజమండ్రి, అమలాపురం, పెద్దాపురం, విజయనగరం, భీమునిపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం, సాలూరు

ప్రస్తుతం అమలులో ఉన్న మున్సిపల్ చట్టం క్రిందనే ఈ అన్ని మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతాయి ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు రెండింటికీ ఒక సమగ్రమైన మునిసిపల్ బిల్లును రూపొందించి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రకటించారు కాని ఈ బిల్లు 1961 నాటికిగాని అమలులోకి రాదు

## ప్రదేశ్ రైతుసంఘ కార్యవర్గ సమావేశం

### జూలై 29 వ తేదీన హైదరాబాద్‌లో

హైదరాబాద్, జూలై 20

ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ వై విశ్వనాథరావుగారు ప్రకటిస్తున్నారు

ప్రదేశ్ రైతుసంఘ కార్యవర్గ సమావేశం హైదరాబాద్‌లోని సంఘ కార్యాలయంలో ఈనెల 29 వ తేదీ ఉదయం 9 గంటలకు జరుగుతుంది కార్యవర్గ సభ్యులంతా 28 వ తేదీ సాయంకాలానికి హైదరాబాద్ చేరుకోవాలని కోరుతున్నాం

ఏ మోర్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

స్థాపితము 1956 నాగేశ్వరరావురోడ్ - గాంధీనగరం, విజయవాడ

ఇంజనీరింగు చదువుకోవాలని ఉండి కాలేజీలలోగాని పాలిటెక్నిక్‌కట్టలోగాని సీటు రాని వారందరు నిరాశ చెందనవసరం లేదు SSLC ESLC పెట్రికులేషన్ పరీక్షలకు కూర్చున్నవారందరు ప్యాసైనా తప్పినా, కాంపోజిట్ లెక్కలు ఉన్నా లేకపోయినా, వయస్సుతో నిమిత్తము లేకుండా సివిల్, ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజనీరింగు గ్రూపులలో హయ్యర్ లోయర్‌గ్రేడ్ గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలకు శిక్షణ పొందవచ్చును హాస్టలువసతి కలదు టెక్నికల్ లైబ్రరి, వ్యక్తిగతమైన శ్రద్ధ ఎక్కువ కాతం పరీక్ష ఫలితములు ప్యాసయినవారికి ఉద్యోగములు తెచ్చుకొనుటలో సహాయము చేయుట మా ప్రత్యేకతలు కేరళ, మద్రాసు మైసూరు మొదలగు ఇతర రాష్ట్రములనుండి కూడ వచ్చిచదువుట మా ప్రత్యేకతల ప్రాముఖ్యమే

కాలేజీ తెరువబడి క్లాసులు జరుగుచున్నవి చేరదలచినవారు త్వరలో చేరవలెను ప్రాస్పెక్టస్, అప్లికేషను ఫారములు ఒక రూపాయి మనియార్డరు ద్వారా పంపి పొందవచ్చును ఐ జానకి రామయ్య ప్రిన్సిపాల్

విశాలాంధ్ర

బుధవారం 22-7-1959

వికారి నామ సంవత్సర
ఆషాఢ
బహుళ విదియ ఉ. 6-22
తదియ తె 5-20

## "కొత్త సీసాలో పాతసారా"

కేరళ ప్రభుత్వాన్ని తొలగించాలని రాష్ట్రపతికి కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమర్పించిన విజ్ఞప్తి పత్రం పత్రికల్లో ప్రకటించబడ్డది. ఆ పత్రంలో గల ఆరోపణలపై వ్యాఖ్యానిస్తూ "ఇవి కొత్తవి గావు. ఏదే పదే పల్లించబడినవి. ఖండి చబడినవి మాత్రమే" నని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్ అన్నారు.

ఈ పేరులు సమయాలు మారుతూవచ్చినా నిజానికి యీ ఆరోపణలు, కమ్యూనిస్టు పార్టీపైన, కమ్యూనిస్టు ప్రభుత్వంపైన పదే పదే వచ్చినవే. ఈ ఆరోపణలు తెచ్చినవారు కొత్తవారు కాకపోవచ్చు. ఆరోపణలు అభూతకల్పనమని కేరళ ప్రభుత్వం సాక్ష్యాధారాలతో సహా సవివరంగా లిఖితపూర్వకంగా ఖండించింది కూడా.

కమ్యూనిస్టు పార్టీకి బలం చేకూరగూడదని 1957 జనవరిలో ఎన్నికలలో ఏ ఏ శక్తులు పార్టీలు, పత్రికలు ప్రచారం చేశాయో అవే నేడు యీ ఆరోపణల జాబితాను ప్రదర్శిస్తున్నాయి. ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ నెగ్గితే ధనమాన ప్రాణాలకు మరణానికి దక్షిణ వుండదనీ, ప్రజాస్వామికానికి ముప్పు వాటిల్లుతుందనీ ఏడు ప్రచారాన్ని కొనసాగించారో అదే ప్రచారాన్ని కమ్యూనిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా యిప్పుడూ కొనసాగిస్తున్నారు. కాపోతే రూపం, పేరు మారుతూ వచ్చాయి అదివరకు ఎన్నికల ప్రచారంగా వున్నది. కమ్యూనిస్టుప్రభుత్వం ఏర్పడిన అంతరం ఖండనల రూపం తీసుకుంది అదే "ఛార్జిషీటు" రూపం ధరించింది. ఆ నామకరణం సుబాట్లపాలైన అనంతరం విజ్ఞప్తిపత్రం రూపం ధరించింది.

ఇంగ్లీషు సామెతవలె కొత్త సీసాలో పోసిన పాతసారా ఇది అయితే ఇందులో విశేషం లేకపోలేదు. ఈనెల 10 వ తేదీ రాష్ట్రపతికి సమర్పించబడిన వినతి పత్రాన్ని 20 వ తేదీనిగాని పత్రికలకు విడుదలచేయకపోవడం ఒక విశేషం. ముందు "ప్రత్యక్ష పోరాటాన్ని" ప్రారంభించి, తదనంతరం ప్రభుత్వ సేరాలేమిటో తేల్చుకొని, ఆ జాబితాను రాష్ట్రపతికి సమర్పించడం మరొక విశేషం "ప్రత్యక్ష చర్య"కు పూనుకొనేముందు ప్రభుత్వ దృష్టికి తమ ఆరోపణలు తెచ్చి, చర్చించకపోవడం యీ "ప్రజాస్వామిక వాదుల" ప్రవర్తనలో గల ఇంకొక విశేషం.

ఇన్ని వికృతరూపాలు, విశేషాలు కలిగిన అభూతకల్పనల పట్టిక నొకదాన్ని రాష్ట్రపతికి కేరళ కాంగ్రెసుకమిటీ సమర్పించడం, దాన్ని ఆధారంచేసుకొని ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేయమని కోరడం, గత ఎన్నికల్లో వోడిపోయినవారు, నిర్ణీతకాలం ముగియకముందే మళ్ళీ ఎన్నికలుపెట్టమని సవాల్ చేయడం ప్రజాస్వామికంకాదు, దానికి కాంగ్రెసు తగిలించిన పెరితల మాత్రమే.

కాంగ్రెసు ప్రభుత్వాలపై ఇటువంటి నేరారోపణల జాబితాలను తయారుచేయడానికి కల్పనా చాతుర్యం ఏమాత్రం అవసరంలేదు వందలు వేల సంఖ్యలో నిర్దుష్టమైనరూపంలో అవి నిత్యం కానవస్తాయి అటువంటివాటి నన్నింటినీ జాబితాగా మార్చి రాష్ట్రపతికి సమర్పించితే ఒక రాష్ట్ర ప్రభుత్వం రద్దు అవుతుందనే అభిప్రాయం ఖాయపడితే ఈ దేశంలో కాంగ్రెసు ప్రభుత్వం అంటూ ఒక్కటీ, ఒక క్షణం గూడా మనడానికి అవకాశం లేదు.

ఎన్నికల్లోఓడిపోయినశక్తులు పదేపదే మళ్ళీ ఎన్నికలకు సవాల్‌చేస్తూ, అభూతకల్పనలని, నిరూపించబడిన వాటినే పునరారోపిస్తూ సక్రమంగా ఎన్నికైన ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేయమంటూంటే దానికి కేంద్రంలో ఆదరణ లభించడం మన దేశ భవిష్యత్తుకే చేటుగా పరిణమిస్తుంది దేశానికి అటువంటి చేటు తెచ్చే కేరళ కాంగ్రెసుకమిటి కోర్కెను రాష్ట్రపతి ఏమాత్రం అంగీకరించరనీ, నిరాకరిస్తారనీ ఆశిస్తున్నాం.

## ప్రభుత్వ భీమా ప్రాంతీయ బోర్డు సమావేశం

హైదరాబాద్, జూలై 20

ప్రభుత్వభీమా శాఖ రేవన్ ఆంధ్ర ప్రాంతీయబోర్డు సమావేశం కార్మిక శాఖామంత్రి శ్రీ పండితయ్య గారి అధ్యక్షతను నేడిక్కడ జరిగింది. రాష్ట్రప్రభుత్వ ఆరోగ్యశాఖ కార్యదర్శి, వైద్యశాఖ డైరెక్టరు, లేబర్ కమిషనర్, ప్రభుత్వభీమా శాఖా రేవన్ తరపున ఉన్న కేంద్రప్రభుత్వోద్యోగి సమావేశానికి హాజరయ్యారు.

మంత్రి శ్రీ పండితయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రభుత్వ భీమా పథకం కలవ ఫ్లూ జ్వరాలు వచ్చినప్పుడు ప్రభుత్వోద్యోగులకు, ఈ పథకంక్రింద ఉన్న కార్మికులకు ఎంతో సత్వరసహాయం జరిగిందనీ, ఇది చాలా ఉపయోగకరంగా ఉన్నదని రోజురోజుకు శోభతెల్లకువుతూందనీ అన్నారు.

ఆర్థిక యిబ్బందులున్న ఈరోజుల్లో ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఇతర సహాయాలు కావలసి వచ్చినప్పుడు ఈ పథకం చాలా ఉపయోగకరంగా వుంటుందన్నారు.

ఈ ప్రాంతీయ బోర్డులో యజమానులు, కార్మికులుగూడా వున్నారు ఇదొక సలహా బోర్డుగా పనిచేస్తుంది.

కార్మికుల నిమిత్తం, ఉద్యోగుల నిమిత్తం ప్రభుత్వం ఏర్పరచిన ఈ పథకం క్రింద, ఆరోగ్యం, క్రమశిక్షణ, పనిలో గాయాలు, వైద్యం మొదలైన సమస్యలలో తోడ్పడుతుంది. డబ్బు కూడా యిస్తుంది. హైదరాబాద్, విజయవాడ, నెల్లూరు, గుంటూరు, మంగళగిరి, ఏలూరు, విశాఖపట్నం, చిట్టివలస, నెల్లిపర్లలో మొత్తం 86 మందికి ప్రస్తుతం ఈ పథకం వర్తించబడింది త్వరలో పరంగల్, సికింద్రాబాద్‌లకు కూడా వర్తింపజేయనున్నారు.

## రేపు కార్మికుని నిరాహారదీక్ష

విశాఖపట్నం, జూలై 20

కమ్మని లక్ష్మీపతి అనే పోర్టు ఇంజనీరింగ్ డిపార్టుమెంటులోని కార్మికుడు ఈ నెల 15 నుండి ఇంజనీరింగు డిపార్టుమెంటు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ వర్క్స్ ఆఫీసు వద్ద నిరాహారదీక్ష ప్రారంభించాడు. పోర్టు ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో 28 సంవత్సరాల సర్వీసు గల సీనియర్ కార్మికుడు - కర్ర వైద్యన్నను పోర్టు అధికారులు జేసుబైన కారణాలతో 12-6-59 నుండి వుద్యోగంనుండి తొలగించారు అందుకు నిరసనగా లక్ష్మీపతి నిరాహారవ్రతం పూనాడు నన్ను వైద్యన్నను తిరిగి పనిలో పెట్టుకోవాల్సిందిగా లక్ష్మీపతి కోరాడు.

కేరళలో

# ప్రత్యక్ష చర్యలపట్ల నానాటికి పెరుగుతున్న ప్రాతికూల్యం

## నాయర్ సొసైటీ నాయకుల ప్రకటనలు

తిరువనంతపురం, జూలై 20

కేరళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు లేవదీసిన "విముక్తియుద్ధం"వల్ల రోజురోజుకి ప్రాతికూల్యం పెరుగుతోంది. ఎవరైతే ఈ విముక్తి యుద్ధాన్ని లేవదీశారో వారి అనుయాయులే చివరకు వారిని వ్యతిరేకిస్తూ బాహాటంగా విమర్శిస్తున్నారు.

నాయర్ సర్వీసు సొసైటీ మన్నాడి కార్యదర్శి ఒక ప్రకటనచేస్తూ నాయర్ సొసైటీలను రాజకీయాలలోకి లాగడానికి శ్రీ మన్నాత్ పద్మనాభన్ ఎటువంటి హక్కు యిచ్చారని ప్రశ్నించారు శ్రీ మన్నాత్ పదికి నాభన్ వంటివారి స్వప్రయోజనాలకు నాయర్ కులాన్నంతనూ, ఉపయోగించుకోవటమే చివరకు జరిగేదని ఈ ప్రకటనలో తెలియజేశారు ప్రకటనలో ఇంకా ఈ విధంగా ఉంది

"ఈ ప్రభుత్వాన్ని కూలదోయాలని యత్నిస్తున్న కేరళ కాంగ్రెస్ పక్షపాతధోరణులు, పెద్ద భూస్వాములు, స్కూలు మేనేజర్లు ఎత్తుగడలో శ్రీ మన్నాత్ పద్మనాభన్ పడ్డారు నాయర్ కులం ప్రయోజనాలను కాంక్షించే ప్రతివారూ శ్రీ మన్నాత్‌ను ఈ ఉద్యమం నుండి ఉపసంహరించుకోవాలని కోరుతున్నారు

నాయర్ కులస్తుల ప్రయోజనాలకు జాతీయ ప్రయోజనాలకుకూడా దెబ్బగొట్టే ఇటువంటి "విముక్తి యుద్ధం"లో మేము ప్రాణాలను కోల్పోవడానికి సంసిద్ధంగాలేము

ఈ ప్రకటనపై మన్నాడి నాయర్ సొసైటీ కార్యవర్గం ఇంకా 46 మంది ఇతరుల సంతకాలు చేశారు.

## అరిక్కాడ్ నాయకుల ప్రకటన

కేరళలో మతాధిపతులు, స్కూలు మేనేజర్లు, అభివృద్ధి నిరోధకులు, భూస్వాములు ప్రారంభించిన పోరాటానికి వత్తడుగా నాయర్ సర్వీసు సొసైటీలను, ఈ సొసైటీల నాయకత్వం వినియోగించుకుంటున్నదని అరిక్కాడ్ ప్రాంతంలోని 52 మంది నాయర్ నాయకులు మరొక ప్రకటన చేశారు

నాయర్లకు, అధిక సంఖ్యాక ప్రజలకు ఎంతో మేలుచేసిన ప్రభుత్వాన్ని కూలదోయడమే వీరి ఉద్దేశ్యమనీ, ఇటువంటి చర్యలకు నాయర్ సొసైటీలను వినియోగించుకోవడమే వారి ఉద్దేశ్యమనీ అన్నారు

ఉద్యోగాలలో స్థానాలను కేటాయించే విధానానికి కాంగ్రెస్ ప్రభుత్వానిదికాదనీ, ఇందుకు శ్రీ మన్నాత్ పద్మనాభన్ స్వయంగా కారకుడని అన్నారు కేటాయింపులవల్ల నాయర్ల ప్రయోజనాలకు భంగమేమీ కలగలేదని అన్నారు

"రాష్ట్రంలోని రాజకీయపార్టీలన్నీ సాధారణ కేటాయింపులకు అనుకూలంగా ఉంటే ప్రభుత్వాన్ని కూలదోయడం ద్వారా ఈ కేటాయింపు ఏ విధంగా గట్టు అవుతుంది?

"నాయర్లకు విద్యాచట్టం ఏవిధంగా హానికరం? ఉపాధ్యాయులకు సేవాశీలతను చెల్లించడం, పైనేటుమేనేజ్‌మెంట్లు, పై అధికారుల అజమాయిషీ నాయర్ల ప్రయోజనాలకు ఏమీ భంగకరంకాదు.

"భూసంస్కరణల బిల్లువలన ఎంతమంది నాయర్లకు నష్టం కల్గుతుంది? నాయర్లలో నూటికి ఇద్దరుగా ఉన్న భూస్వాములకు నష్టంకల్గితే మిగిలిన రైతాంగాని కందరకూ లాభకరంగా ఉంటే ఈ బిల్లును నాయర్లు వ్యతిరేకించవలసిందేనా? అని ఈ ప్రకటనలో అడిగారు ప్రకటనలో ఇంకా ఈ విధంగాఉంది

"నాయర్లకు కాంగ్రెస్, పి ఎస్ పి మంత్రివర్గాల కాలంలో ఏమిచేశారు? వీరిలో ఎవరైనా అధికారానికి తిరిగి వస్తే నాయర్ల ప్రయోజనాలకు రక్షిస్తారని గ్యారంటీ ఏమైనా ఉందా? అటువంటి పరిస్థితిలో నాయర్లకు మిగిలిన అధిక సంఖ్యాక ప్రజలకు ఎంతో మేలుచేస్తున్న కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలదోయడానికి నాయర్లు ఎందుకు ఈ "విముక్తి యుద్ధం"లోదిగాలి?"

అంతేకాదు ఈ నాడు నాయర్ సొసైటీలను భూస్వాములు, ఇతర అభివృద్ధి నిరోధకులు తమ గుప్పిటలో ఉంచుకొని తమ చిత్తం వచ్చినట్లు ఉపయోగించుకుంటున్నారు ఈ విముక్తి యుద్ధం పట్ల సామాన్య నాయర్లకు ఎట్టి ఆసక్తి లేదు. నాయర్ సొసైటీ నాయకులు గనుక స్కూళ్ళను మూసివేయిస్తే ఆ సొసైటీ ముఖం ఇంకెవరూ చూడరు"

## శ్రీఘటర్జీ కేరళ పర్యటన వాయిదా

లక్నో, జూలై 20

కేరళ పరిస్థితిని పరిశీలించేందుకై ఆ రాష్ట్రం పర్యటించాలనుకున్న శ్రీ యస్ వి ఘటర్జీ ప్రస్తుతానికి తన కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు

గతవారంలో, ప్రజాస్వామిక న్యాయవాదుల ఆధ్వర్యమున ఏర్పాటుచేసిన సభలో శ్రీ నంబూద్రిపాద్ ప్రసంగించినపుడు, కేరళ పరిస్థితిని పరిశీలించడానికి ప్రముఖ మాజీ న్యాయమూర్తులతో కూడిన ఒక సంఘం ఆ రాష్ట్రంలో పర్యటిస్తుందని శ్రీ ఘటర్జీ అన్నారు ప్రకటించారు

శ్రీ ఘటర్జీ మన్నాత్ పద్మనాభన్‌నూ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నాయకుడు త్రిదీప్‌చౌదరినీ కలుసుకున్నారు వారితోనూ, కేరళ ముఖ్యమంత్రితోనూ, మద్రాసు కేరళ న్యాయవాదులతోనూ చర్చించానని ఆయన చెప్పారు కేరళకు పరిశీలక బృందాన్ని పంపించాలా లేదా అన్న సమస్య అఖిలభారత ప్రజాస్వామిక న్యాయవాదుల సమస్య నిర్ణయించాలని ఆయన చెప్పారు ఆ సమస్య పరిశీలక బృందాన్ని పంపించాలని నిర్ణయిస్తే, ఏ విషయాలను పరిశీలించవలసినదీ కూడ వారు నిర్ణయిస్తారని ఆయన చెప్పారు

## గ్రిండ్లే బ్యాంకు ఉద్యోగుల సమ్మె విరమణ

### సామరస్య పరిష్కారానికి మేనేజిమెంటు ఒప్పుదల

న్యూఢిల్లీ, జూలై 21

గత నెలరోజులుగా సమ్మెచేస్తున్న గ్రిండ్లేబ్యాంకు ఉద్యోగులు కేరళ, ఢిల్లీ, కలకత్తా, బొంబాయి మొదలైన చోట్ల సమ్మె విరమించారు

సామరస్యపూర్వకంగా వివాదాన్ని పరిష్కరించుకోడానికి యజమానులూ, ఉద్యోగులు సమ్మతించి నందున ఈ విధంగా సమ్మె విరమించడానికి నిర్ణయించారు

మధ్యవర్తి రాజీ పరిష్కారంద్వారా ఈ వివాదాన్ని పరిష్కరించుకోడానికి యజమానులు, ఉద్యోగులు సమ్మతించి నందున ఈ విధంగా సమ్మె విరమించడానికి నిర్ణయించారు

మధ్యవర్తి రాజీ పరిష్కారంద్వారా ఈ వివాదాన్ని పరిష్కరించుకోడానికి మేనేజిమెంటు, ఉద్యోగుల ప్రతినిధులు అంగీకరించారు మధ్యవర్తి పరిష్కారం విఫలమైతే మధ్యవర్తి తీర్పునకు కట్టుబడి ఉండడానికి ఉభయపక్షాలవారు అంగీకరించారు

కేంద్ర కార్మిక శాఖామంత్రి శ్రీ నందా గత రెండురోజులుగా ఉభయపక్షాలవారితోను సంభాషణలు జరిపారు ఫలితంగా ఈరాజీ కుదిరింది

ఈ సందర్భంలో కార్మిక శాఖామంత్రి శ్రీ నందా ఒక ప్రకటనచేస్తూ మధ్యవర్తి రాజీసంభాషణలు జరుగుతున్నంతకాలం అటు ఉద్యోగులుగాని, ఇటు యజమానులుగాని ఎటువంటి తీవ్రచర్యలకు దిగకపోవడం సులభమయిందన్నారు

యజమానులు ఉద్యోగులమీద ఎటువంటి చర్యలు తీసుకోరాదనీ, అదే విధంగా ఉద్యోగులు ప్రత్యక్ష చర్యగాని తదితర ఆందోళనలుగాని దిగరాదని ప్రకటించారు.

## సానుభూతిసమ్మెల విరమణ

అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ ప్రభాత్ కార్ (యు. పి) ఒక ప్రకటనచేస్తూ ఈ సమ్మె సందర్భంలో 28 వ తేదీన తలపెట్టిన సానుభూతి సమ్మెలనుకూడా తాము విరమిస్తున్నామని తెలియజేశారు. వివాద పరిష్కారానికి కేంద్ర కార్మిక మంత్రి చేసిన కృషికి అభినందించారు.

ఎర్నాకులం, జూలై 20

కేరళ కేథలిక్కు తీగ ఆధ్వర్యంక్రింద నిన్న జరిగిన కేథలిక్కు క్రైస్తవుల సమావేశం క్రైస్తవులకు ప్రాతినిధ్యం వహించవలంటూ, ఎర్నాకులం అర్చిబిషప్పు, మీరపోల్లీ అప్పచిమప్పు సంయుక్తంగా రాష్ట్రపతికి, ప్రధాని నెహ్రూకూ ఒక తంతి పంపారు

# జలమార్గాల అభివృద్ధికి తృతీయప్రణాళికలో 50 కోట్లు

## కేటాయించాలని విచారణ కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, జూలై 20

నదులు, కాలువలు మొదలైన నీటి రవాణాల అభివృద్ధికిగాను తృతీయ ప్రణాళికలో కనీసం రు 50 కోట్లు కేటాయించాలని నీటి రవాణాల కమిటీ వారు సిఫారసు చేశారు

బకింగ్‌హాం కాలువను అభివృద్ధిచేసి మద్రాసు హార్బరుతో కలుపవలసిన అవసరం ఏమీ కనపడదని కమిటీ అభిప్రాయం వెలిబుచ్చింది

1947 లో కేంద్ర ప్రభుత్వం ఈ కమిటీని నియమించింది కమిటీ నివేదిక ఇప్పుడు ప్రభుత్వానికి అందింది. నివేదికలో ఇంకా ఈ దిగువ ముఖ్యాంశాలున్నాయి:

దేశంలో నీటిరవాణాల అభివృద్ధికి కేంద్రం బాధ్యత తీసుకోవాలి ఇంతవరకు నీటిరవాణాలను గురించి తగిన సమాచారంలేదు సాంకేతిక పరిజ్ఞానం, అనుభవాలు లేకపోవడం వలన ఇవి నాశనానికి తీసికట్టు అవుతున్నాయి

ఇతర రవాణాల ద్వారా జరిగే రవాణాకు, నీటి రవాణాలు ఎంతో సహాయకరంగా ఉంటాయి నీటి మార్గము కూడా స్వల్ప వ్యయంతో కూడుకొని ఉంటుంది

అందువేత కేంద్ర రవాణా రహదారుల శాఖలో నీటి రవాణాల అభివృద్ధి నిమిత్తం ప్రత్యేక సాంకేతిక శాఖను ఏర్పరచడం అవసరం

బ్రహ్మపుత్రనదిని విమానంమీదుగా సర్వే చేయాలనీ, హుగ్లీ నదిని దగ్గువను మరికొన్ని సౌకర్యాలు కల్గించాలనీ, ఆంధ్రలోని బకింగ్‌హాం కాలువను బాగుచేసి మద్రాసు హార్బరుతో కలుపవలసిన అవసరంలేదనీ, మేటలు వేయకుండా అప్పుడప్పుడు త్రవ్వితే చాలుననీ ఈ కమిటీ చేసిన మరికొన్ని సూచనలు కేరళలో జలమార్గాలను అభివృద్ధి చేయ వలసిన అవసరం కూడా ఉందని ఈ కమిటీ సిఫార్సు చేసింది

# కేరళలో ప్రతిపక్షాల దౌర్జన్య చర్యలు

తిరువనంతపురం, జూలై 20

త్రిచూర్ జిల్లాలో, పట్టిచిరా గ్రామ పంచాయితీ సభ్యుని (కమ్యూనిస్టు) యింటిపై ఉద్యమ కార్యకర్తలు రాళ్ళు రువ్వి, ఆ తరువాత ఆయింటికి నిప్పంటించారని, ప్రభుత్వ ప్రకటన వెలువడింది

## కమ్యూనిస్టులపై దాడి తొమ్మండుగురుకుగాయాలు

క్విలన్, జూలై 20

విమోచన సరుకుసమితి కార్యకర్తలు నిన్న కమ్యూనిస్టు సానుభూతిపరులనూ కమ్యూనిస్టు కార్యకర్తలనూ కొట్టిన ఫలితంగా తొమ్మిదిమందిగాయపడ్డారు అందులో ముగ్గురికి తీవ్రంగా గాయాలు తగిలాయి గాయాలు తగిలిన వారందరినీ జిల్లా ఆస్పత్రిలో చేర్చారు

కొంతమంది కమ్యూనిస్టు సానుభూతిపరులు కార్యకర్తలూ ఒక టీ షాపులో టీ త్రాగుతూండగా, విమోచనసమితి వారు దాడిచేశారు గాయాలు తగిలినవారందరూ కమ్యూనిస్టు సానుభూతిపరులూ, కమ్యూనిస్టు కార్యకర్తలూను

## కేరళ ప్రతిపక్షాల ఆందోళన

పాల్ఘాట్, జూలై 20

ప్రభుత్వ కార్యాలయాలముద్ద పికెటింగు చేసిన 118 మందిని నేడు పోలీసులు అరెస్టు చేశారు.

## కమ్యూనిస్టు ఊరేగింపుపై దాడి

గత రాత్రి ఢిల్లీ కమ్యూనిస్టు నాయకుడు ఫరూకి పభకు వెళ్తున్న పెద్ద కమ్యూనిస్టు ఊరేగింపుపై, ప్రతిపక్షాల జాలంజీర్లు రాళ్లతోనూ, కర్రలతోనూ దాడిచేశారు. అందు మూలంగా 18 మందికి దెబ్బలు తగిలాయి వారందరినీ ఆస్పత్రిలో చేర్చారు

ఈ సందర్భంలో పోలీసులు అయిదుగురిని అరెస్టు చేశారు.

## అలెప్పీలో

అలెప్పీలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలముద్ద బస్సులముద్ద పికెటింగు చేస్తున్న 874 మందిని పోలీసులు నేడు తొలగించారని ప్రభుత్వ ప్రకటన వెలువడింది

కయాంగులంలో, బస్సులముద్ద పికెటింగు చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లెత్తాలను ప్రయోగించి, చెదరగొట్టారు

## బస్సుల టైర్ల కోసివేత

క్విలన్‌లో బస్సులముద్ద పికెటింగు చేస్తున్న జాలంటీర్లు, రెండుచోట్ల 4 బస్సుల టైర్లను కోసివేశారు ఉద్యమ జాలంటీర్లు భారత-కాశ్మీర్ ప్రాంతానికి చెందిన నీటి గొట్టాలను రోడ్డుకడ్డంగా పెట్టారు.

కడనకహైస్కూలులో, యితర పక్షాల విద్యార్థులకు కొట్లాట జరిగింది కొంతమందికి దెబ్బలు తగిలాయి. ఇద్దరు విద్యార్థులకుకూడా స్వల్పగాయాలు తగిలాయి విచారణ జరుగుతోంది.

## పారిశ్రామికసంస్థలో ప్రేలుడు

### విద్రోహచర్య అని కేరళ ప్రభుత్వ అనుమానం

త్రిచూర్, జూలై 20

చలకుడి పారిశ్రామిక సంస్థలో ఈ రోజు ఉదయం ప్రేలుడు సంభవించిందనీ, ఆ ప్రేలుడు జరిగినచోట కొంత తుపాకీమందు, ఇతర ప్రేలుడు పదార్థాలు దొరికాయనీ, ఇది ఏదో విద్రోహకర చర్యయే అయిఉంటుందనీ కేరళ ప్రభుత్వం ప్రకటించింది

## కాలికట్‌లో

జిల్లాకలెక్టరు కార్యాలయం ముందు పికెటింగు చేస్తున్న వారిలో 59 మందిని నేడు పోలీసులు అరెస్టుచేశారు. అరెస్టు అయిన వారిలో మునిసిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలరూ ఉన్నారు.

## ఆలెప్పీలో

ఆలెప్పీలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలముద్ద బస్సులముద్ద పికెటింగు చేసినందుకుగాను 51 మందిని నేడు పోలీసులు అరెస్టుచేశారు అరెస్టు అయినవారిలో ఒక కాంగ్రెసు యం ఎల్ ఏ ఉన్నారు.

## మద్రాసులో కేరళ ప్రతిపక్ష నాయకుల ప్రసంగాలు

మద్రాసు, జూలై 20

కేరళ ప్రజల సహాయక సంఘం ఆధ్వర్యాన నిన్న మద్రాసులో జరిగిన సభలో, కేరళ ప్రభుత్వం రాజీనామా చేసి, మరల ఎన్నికలకు నిలబడాలని ఒక తీర్మానం చేయబడింది

ఆ సభకు తమిళనాడు కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ రాజారాం అధ్యక్షత వహించారు. ఆ సభలో శ్రీ కె బి మీనన్ కూడ ప్రసంగించారు కేరళ విద్యాబిల్లు ద్వారా, పాఠ్యపుస్తకాల్లో కమ్యూనిస్టు సిద్ధాంతాలను నూరిపోయాలని కేరళ ప్రభుత్వం ప్రయత్నిస్తోందనీ, కమ్యూనిస్టులకు ప్రజాస్వామ్యంలో విశ్వాసం లేదనీ, అందువల్ల ప్రభుత్వం పోవాలనీ ఆయన చెప్పారు

ఆ తరువాత శ్రీ పరంపల్లి గోవిందమీనన్ ప్రసంగించారు

ఆయన కేరళ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ప్రభుత్వానికి స్థైర్యం లేక మునిసిపల్ ఎన్నికలను జాయిదా వేసిందన్నారు కేరళలో జోక్యం చేసుకోవాల్సిందిగా ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

## కేంద్రం జోక్యం చేసుకోవాలట పద్మనాభన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 20

కేరళలో జోక్యంచేసుకోవలసిన విధి కేంద్రానికున్నదని తాను చెప్పేందుకే ఢిల్లీ వచ్చానని, తాను పూర్తి సంతృప్తితో తిరిగి వెళ్తున్నానని శ్రీ మన్నాత్ పద్మనాభన్ నేడు పత్రికా విలేకరులతో చెప్పారు

ఆయన అంతకు ముందు నెహ్రూతో 45 నిముషాలు కేరళ పరిస్థితిని గురించి మాట్లాడారు

"కేరళలో జోక్యం చేసుకోవలసిన విధి కేంద్ర నాయకులకున్నదని తాను శ్రీ నెహ్రూతోనూ, ఇతర నాయకులతోనూ, చెప్పానని ఆయన అన్నారు

కేరళలో ఉద్యమం ఎంతకాలం అహింసాయుతంగా ఉంటుందో తాను చెప్పలేనని శ్రీ నెహ్రూకు చెప్పానని ఆయనన్నారు

కేంద్రం జోక్యం కలగచేసుకోవాలని మీరడిగినదానికి, కేంద్రంతరఫునుండి వచ్చిన సమాధానం ఏమిటని విలేకరులు ఆయనను ప్రశ్నించారు

ఆయన ఇలా చెప్పారు: జోక్యంచేసుకోవాలని నాకు భావిస్తున్నారని నా విశ్వాసం కాని ఎప్పుడు ఏవిధంగా కేంద్రం జోక్యం చేసుకోవాల్సిందిగా నాకు నిర్ణయించినట్లు కన్పించదు.

కమ్యూనిస్టులే తిరిగి అధికారంలోకి వస్తే తిరిగి ఉద్యమం ప్రారంభిస్తారా అన్న ప్రశ్నకు పద్మనాభన్ సమాధానమిస్తూ, అట్లాంటిది జరుగుతుందని తాను నమ్మలేపడం లేదన్నారు ఒకవేళ అట్లాంటిదే జరిగితే తాను రాష్ట్రంనుండి ఏ బీహారులో, బెంగాల్‌లో పోయే ఆలోచన చేయాలని ఉంటుందన్నారు

మరొక ప్రశ్నకు పద్మనాభన్ ఇలా చెప్పారు

మీరు నన్ను నరకానికి వెళ్ళమన్నా వెడతాను కాని, మీరు నన్ను కమ్యూనిస్టులతో సహకరించవలసిందని మాత్రం అడుగకండి

## స్కాండినేవియా దేశాల్లో క్రుశ్చేవ్ పర్యటన రద్దు

లండన్, జూలై 20

ప్రస్తుతం పోలెండులో పర్యటిస్తున్న సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ ఆ పర్యటనానంతరం తనభార్యనితో సహా ఫిన్లాండు, స్వీడన్, నార్వే, డెన్మార్కు దేశాలను తప్పక సెలవుసందర్శించాలని అనుకొన్నారు. ఆ దేశాల ప్రభుత్వాలన్నీ వారిని ఆహ్వానించాయి కూడా

ఇప్పుడు క్రుశ్చేవ్ ఆ దేశాల పర్యటన కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకున్నారు ఇలా రద్దుచేసుకున్న విషయాన్ని మాస్కోలోని ఆయా దేశాల రాయబారులకు అధికారరీత్యా తెలియజేశారు

ఆయా దేశాల ప్రభుత్వాలు క్రుశ్చేవ్‌ని ఆహ్వానించి నప్పటికీ, క్రుశ్చేవ్‌కి వ్యతిరేకంగానూ, సోవియటుకి వ్యతిరేకంగానూ స్వీడన్, నార్వే, డెన్మార్కు దేశాల్లో ఇప్పుడు మరింత విచ్చలవిడిగా సాగుతూన్న నీచ ప్రచారమే ఇందుకు కారణమని సోవియట్ ప్రభుత్వం తమ కందజేసిన లేఖలో తెలిపారని స్వీడన్ విదేశాంగశాఖ ప్రతినిధిస్టాక్‌హోమ్‌లో పత్రికలవారితో అన్నారు

స్వీడన్ ప్రధాని టాగె ఎర్లాండర్ ఈ విషయమై ఒక ప్రకటనచేస్తూ, క్రుశ్చేవ్‌ని తిరిగి ఆహ్వానించడానికి తాము గానీ చొరవతీసుకోబోమనీ, నార్వే స్వాతంత్ర్యమూ, పత్రికా స్వాతంత్ర్యమూ తరుచు ప్రజాస్వామ్యానికి తప్పనిసరి అనీ అన్నారు

నార్వే ప్రధాని విగార్ గెర్హార్డ్‌సెన్ ఈ విషయమై వ్యాఖ్యానిస్తూ నార్వే ప్రతిపక్షాలు, సోషలిస్టేతర పక్షాలు నార్వే - సోవియట్ సంబంధాలను చెడగొట్టడం పనిగా పెట్టుకున్నాయని ఖండించారు ఇప్పుడు వీలుకాకపోతే తరువాతఅయినా క్రుశ్చేవ్ నార్వే రాగలరనుకొంటున్నామంటూ నార్వేప్రభుత్వం సోవియట్ ప్రభుత్వానికి లేఖ పంపింది.

ప్రభుత్వ ఆహ్వానికన్నా ఏవో కొన్ని పత్రికలు చేసిన ప్రచారానికే క్రుశ్చేవ్ ఎక్కువ విలువ ఇస్తున్నట్లుందని డెన్మార్కు ప్రధాని హాన్సెన్ వ్యాఖ్యానించారు.

## రోడ్డు రవాణా, రైల్వేకు పోటీగా ఉండరాదు

మదురై, జూలై 21

రోడ్డురవాణా, రైల్వేరవాణాకు పోటీగా తయారైందనీ, ఆ పోటీకారణంగా కొంతకాలంనుండి రైల్వేకి కలుగుతోందని, కేంద్ర రైల్వేల డిప్యూటీ మంత్రి పాలవాజ్ ఖాన్ చెప్పారు

ఈ రెండు రవాణా సౌకర్యాలనూ సమన్వయంచేసే ప్రయత్నాలు జరుగుతాయనే ఆశను ఆయన వెలిబుచ్చారు

3 లక్షల ఖర్చుతో నిర్మించిన కొత్త రైల్వే డివిజన్ ఆఫీసు ప్రారంభానికి ఆయన లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు

# తూర్పు సరిహద్దుపై పాక్ సైనికుల కాల్పులు

## ఇరవైరోజులుగా కొనసాగుతున్న తీరు

షిల్లాంగ్, జూలై 20

తూర్పుపాకిస్తాన్ సరిహద్దు పొడుగునా అనేక ప్రాంతాలనుండి పాకిస్తాన్ సైనికులు భారత సరిహద్దు గ్రామాలపై జూలై మొదటివేదీనుండి మరి తుపాకులతోనూ, రైఫిల్సుతోనూ కాల్పులు సాగిస్తున్నారని ఈ కాల్పులు నేటికీ సాగుతూనే ఉన్నాయి

సరిహద్దుపై తిలాగామ్, ఖల్తాపరా మొదలైన ఆరు భారత గ్రామాలపై ఈ కాల్పులు జరిగాయి. 16 వ తేదీ కాల్పుల్లో ఒక చోట ఒక భారత సరిహద్దు పోలీసు గాయపడ్డాడనీ, భారత సరిహద్దు దళాలు ఎదురు కాల్పులు జరుపవలసి వచ్చిందనీ భారత అధికారులు తెలిపారు

ఈ కాల్పుల విషయమై భారత కేంద్రంలోని విదేశాంగ శాఖ, జైంతియా జిల్లా డిప్యూటీ కమిషనరు తూర్పు పాకిస్తాన

## వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు

### నిర్ణయసంఘానికి నెల్లూరు జిల్లా సంఘం మెమొరాండం

నెల్లూరు, జూలై 18

వ్యవసాయకార్మికుల కనీస వేతనాల నిర్ణాయకసంఘం నెల్లూరుకు జూలై 15 న వచ్చినప్పుడు నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ పేర్ కాలేషాగారు మెమొరాండం సమర్పించారు

జిల్లాలోని వివిధ తాలూకాల రైతాంగం ఆర్థికభరిస్థితులు, వ్యవసాయ కార్మికుల స్థితిగతులు దానిలో వివరించారు.

సాధారణపనికి రోజుకు 1-8-0, బరువుపనులకు 2-0-0 కూలి వుండాలని అందులో పేర్కొన్నారు

### పాలకొల్లు

పశ్చిమగోదావరిజిల్లా పాలకొల్లు సువర్ణ రజత వస్త్ర నిర్మాణసంఘం వార్షికోత్సవం ఆంధ్రప్రదేశ్ యువజన సంఘ కార్యకర్త సభ్యులు శ్రీ యస్ వై సి. భట్టాచార్యులుగారి అధ్యక్షతను జూలై 15 న జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

# రేడియో

బుధవారం, జూలై 23

### విజయవాడ

6-30 సుప్రభాతం వాద్యసంగీతం 6-40 భక్తిరంజని 7-0 తె. వా 7-15 పిల్లల్ల మీరాదాసు నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం వా 8-15 హిం. వా, 12-30 కార్మికులకు 1-0 సంధ్యారంగం శ్రీనివాసరావు, 1-30 సంధ్యారాగాలు 1-50 తె వా 3-30 శ్రోతలకోరికపాటలు, 3-45 మా పా విద్యార్థులకు, 6-0 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకు 7-0 తె వా 7-30 తనస్వంతమైనట్లు రోడ్డుమీద ప్రసంగము (హైదరాబాద్ నుండిరిలే) 7-40 దేశాయి సంగీతము, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియోన్యూస్ రీల్, 8-40 పిల్లల్ల మీరాదాసు, నాదస్వరం, 9-0 ఆ వా. 9-15 సినిమా సంగీతం, 9-30 సంగీత రూపకం, 10-30 సమాప్తి.

### హైదరాబాద్ - బి

6-30 సుప్రభాతం 12-30 కార్మికులకు, 1-0 భువనేశ్వరి, 1-30 బుల్బుల్, 2 10 శ్రీమతి సంగీత్, 2-20 భువనేశ్వరి, 3-45 మా పా విద్యార్థులకు, 6-0 స్థానిక ప్రకటనలు 6-15 గ్రామస్థులకు, 7-0 తె వా 7-15 గ్రామస్థులకు, 7-30 తనస్వంతమైనట్లు! రోడ్డుమీద ప్రసంగము; 9-30 'రాయప్ప' సంగీత రూపకము రచన సి. నారాయణరెడ్డి, 10-30 సమాప్తి

# బజారు ధరలు

విజయవాడ, జూలై 21

[మధ్యాహ్నం గం॥ 1 వరకు]

### బంగారం ధరలు

| | | | |
|---|---|---|---|
| మేలిమి | పాత | 120 | 0 0 |
| | కూన | 118 | 4 0 |
| | నవరసు | 79 | 4 0 |
| కొండి | 100 తులములు | 194 | 0 0 |
| | తులము | 2 | 0 0 |

### ధాన్యం ధరలు

| | | | |
|---|---|---|---|
| 24 నెంబరు | క | 31 | 8 0 |
| కంకణాలు | | 29 | 0 0 |
| 12 నెంబరు | | 28 | 0 0 |
| అక్కుర్లు | | 27 | 0 0 |
| తమలపు | | 27 | 8 0 |

### బియ్యం ధరలు

| | | | |
|---|---|---|---|
| 24 నెంబరు | క | 72 | 0 0 |
| కంకణాలు | | 68 | 0 0 |
| 12 నెంబరు | | 66 | 0 0 |
| అక్కుర్లు | | 64 | 8 0 |
| తమలపు | | 64 | 8 0 |

### అవరాల ధరలు

| | | | |
|---|---|---|---|
| మినుములు 240 పౌ | | 58 | 8 0 |
| కందులు | | 54 | 0 0 |
| నల్ల పెసలు (మాగాణి) | | 60 | 0 0 |
| పచ్చ పెసలు 280 పౌ | | 57 | 0 0 |
| పచ్చ పెసలు (మెట్టవి) | | | |
| పెసరలు (కేశవాళి) | | 49 | 0 0 |
| పెసరలు (పంజాబ్) | | 37 | 8 0 |
| ధనియాలు 26 తంగాళం | | 60/-65 | 0 0 |
| శనగలు | 39 8-0 | 48 | 0 0 |
| ఆముదాలు | | 45 | 12 0 |
| పంచదార (పుయ్యూరు) | | 114 | 0 0 |
| కొబ్బరినూనె డబ్బా | | 38 | 4 0 |
| వెల్లుల్లి మణుగు | | 9 | 4 0 |
| చెట్లం ,, | 5-8-0 | 9 | 8 0 |
| మిర్చి ,, | 21-0-0 | 25 | 0 0 |
| నీరుల్లి ,, | | 2 | 2 0 |
| చింతపండు ,, | 11-0-0 | 15 | 4 0 |
| నువ్వులనూనె ,, | | 36 | 0 0 |
| పేరుపునగప్పు 177 పౌ | | | |
| జగ్గయ్యపేట | | 67 | 0 0 |
| కోదాడ | | 68 | 0 0 |
| నూనె మణుగు | | 19 | 0 0 |
| కోడి 160 పౌనులు | | 33 | 4 0 |
| కొబ్బరికాయలు 1000 పౌకవి | | 227 | 0 0 |
| నంచులు 100 | | 98 | 8 0 |
| డిటో ఫార్వర్డు | | 92 | 0 0 |
| తవుడు | 11/- | 12 | 0 0 |

# కాంగ్రెసుపార్టీ అల్లరులను వెంటనే ఆపివేయించండి

## శ్రీ నెహ్రూకు హిందూపురం కౌన్సిలర్ల డాక్టర్ల, వ్యాపారుల విజ్ఞప్తి

హిందూపురం, జూలై 18

కేరళలో కాంగ్రెసుపార్టీ చేస్తున్న అల్లరులను వెంటనే ఆపుచేయించాలని ప్రధాని నెహ్రూకు అనంతపురంజిల్లా హిందూపురం పురప్రముఖులు 36 మంది విజ్ఞప్తి చేశారు

విజ్ఞప్తి పాఠమిది

"కేరళలో ప్రతిపక్షాలు సాగిస్తున్న ప్రభుత్వవ్యతిరేక చర్యలు, కేవలం విరుద్ధమయినవి, ప్రజాస్వామిక వ్యతిరేకం అయినవి.

అసెంబ్లీలో మెజారిటీ కలిగి వున్నిరంగా పరిపాలన సాగిస్తూన్న ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలకు, కుల మతశక్తులకు హితవుగాని కారణాన "ప్రజా నెల్లుబడ" పేరుతో ప్రభుత్వం నుండి తొలగిపోవాలని శ్రీ నెహ్రూ సూచించడం చాలా విచారకరం. ఇది ప్రజాస్వామిక సాంప్రదాయాలకే విరుద్ధం

కనుక కేంద్రప్రభుత్వం కేరళలో జోక్యం చేసుకోకూడదని, ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెసుపార్టీ సాగిస్తున్న అల్లరులను వెంటనే ఆపించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము"

విజ్ఞప్తి చేసినవారిలో శ్రీయుతులు కె ఆర్ కృష్ణయ్య, (మునిసిపల్ చైర్మన్), అబ్దుల్ కాదరు సాహెబు (కౌన్సిలర్), పి సాబి (కౌన్సిలర్), పెద్దన్న (కౌన్సిలర్), డాక్టరు టి వి బసవరాజు యం. బి బి యస్, డాక్టరు హెచ్ గోపాలరావు యం బి బి యస్, డాక్టర్ జాన్, కె సూర్యనారాయణరావు బి ఎ బి యల్, యం సి నరసింహారెడ్డి (అడ్వకేట్), దాసాయి కార్మ జాన్, (బాలసంఘం అధ్యక్షుడు), యస్ ఆర్. చంద్రకి (మండీ వ్యాపారుల సంఘం డైరెక్టరు) తదితరులు

### సోమలరేగడ పంచాయితీ

### ఉపాధ్యక్ష, సభ్యుల మనవి

ఉదయగిరి, జూలై 18

పరిస్థితులు విషమించకముందే కేరళ ప్రతిపక్షాల దుశ్చేష్టలను ఆపుచేయించాలని ప్రధాని నెహ్రూకు, శ్రీమతి ఇందిరకు నెల్లూరుజిల్లా సోమలరేగడ పంచాయితీ ఉపాధ్యక్షులు చుండి తిరుపాలురెడ్డి, సభ్యుడు శ్రీపి వెంకటరెడ్డిగారు విజ్ఞప్తి లేఖలు పంపారు

### గూడూరు బహిరంగసభ తీర్మానం

గూడూరు, జూలై 17

నెల్లూరుజిల్లా గూడూరులో జూలై 15 న లోకకమ్యూనిస్టుకమిటీ యాజమాన్యమున శ్రీ అంతోటి రమణయ్యగారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగింది సుమారు 8 వేలమంది ప్రజలు హాజరైనారు

జిల్లాకమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ బస్వారెడ్డి కంకరయ్యయం ఎల్ ఏ గారు, జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సభ్యులు శ్రీ పమిచారి రామకోటయ్యగార్లు ఉపన్యసిస్తూ కేరళలో కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని పడగొట్టాలని అల్లర్లు, ప్రభుత్వ ఆస్తుల తగలబెట్టడాలు కేరళ ప్రజలకు తీరని నష్టం కలిగిస్తాయనీ, మంత్రులను హత్య చేస్తామని బహిరంగంగా ఉపన్యాసాలిస్తూ ప్రజలను గందరగోళం చేస్తున్నారని తెలియజేశారు.

ఆ తర్వాత ప్రతిపక్ష దుర్మార్గాలను ఖండిస్తూ తీర్మానించారు.

సభానంతరం పాలకొల్లు బాలికలచే పూర్ణమ్మ కథ, కల్లాటి వీర చరిత్ర బుర్రకథలు చెప్పబడ్డాయి.

### అనకాపల్లినుండి తంతులు

అనకాపల్లి, జూలై 18

విశాఖజిల్లా అనకాపల్లి నుండి: లీడ్ దుకాణాల, సైకిళ్లపాత్రులు, చిల్లర దుకాణాల యజమానులు కొందరు ప్రధానమంత్రికి "కేరళలో కాంగ్రెసు అరాచకాలను ఆపకపోతే చాల తీవ్ర పరిణామాలు సంభవిస్తాయి" అని టెలిగ్రాములు పంపించారు

### రాజమండ్రి ఇత్తడి పనివారల తీర్మానం

రాజమండ్రి, జూలై 19

రాజమండ్రి ఇత్తడి కార్మికుల యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ బూడిద కోటిలింగంగారి అధ్యక్షతను నిన్న జరిగింది క్రింది తీర్మానం చేశారు.

"రాజ్యాంగబద్ధంగా ప్రజలచే ఎన్నికైన కేరళ ప్రభుత్వాన్ని హింసాచర్యతో కూలద్రోయుటకు ప్రతిష్టాలు సాగించుచున్న దుర్భర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము"

కేరళ ప్రభుత్వాన్ని రాజ్యాంగవ్యతిరేక పద్ధతుల్లో దింపివేయాలని అల్లరు చేస్తున్న ప్రతిపక్షాల చర్యలను నిరసిస్తూ క్రింది సంస్థలవారు తీర్మానాలు, లేఖలు పంపించారు

పెనుకపల్లి గ్రామయువజన సంఘం, అనకాపల్లి మునిసిపల్ వర్కర్సుయూనియన్, సోమలరేగడ గ్రామ కమ్యూనిస్టులాళు.

### నాపడా కమ్యూనిస్టు కమిటీ టెలిగ్రాం

నాపడా, జూలై 18

శ్రీకాకుళంజిల్లా నాపడా కమ్యూనిస్టుకమిటీ, యువజన సంఘాల ప్రధానికి, రిపబ్లిక్ అధ్యక్షునికి కేరళలో జోక్యం కల్గించుకోరాదని తంతులు పంపారు

### భీమవరం

కేరళ అసెంబ్లీలో మెజారిటీగల ప్రభుత్వాన్ని కూలద్రోయాలని ఇతర పార్టీలు చేసే ప్రయత్నాలన్నీ స్వార్థపూరితమైనవనీ, ఈ పద్ధతిని కొనసాగిస్తే ప్రజలకు కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకం పోతుందని బచ్చేరు గోదావరి జిల్లా ధీమవరం అడ్వకేట్ శ్రీ ఎం వి ప్రభాకరరావుగారు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు ఒక లేఖ వ్రాశారు

### చనుబండ

కేరళలో కేంద్ర ప్రభుత్వ జోక్యం కరదని చనుబండ గ్రామ కమ్యూనిస్టు కమిటీ సమావేశంలో తీర్మానించారు తీర్మానం నకలును ప్రధాని నెహ్రూకు పంపించారు.

### పరంగల్‌లో కేరళ వారోత్సవం

వరంగల్, జూలై 18

వరంగల్ పట్టణ కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన వరంగల్‌లో వివిధ కార్మికవాడల్లో కేరళ వారోత్సవం జరిగింది

కేరళలో కేంద్ర ప్రభుత్వ జోక్యం, మధ్యకాలంలో ఎన్నికలు కూడదని తీర్మానాలు చేసి రాష్ట్రపతి, ప్రధాని మంత్రిగార్లకు పంపించారు

కాజీపేట్ కార్డు కార్మికులు, పౌరుల సమావేశానికి పట్టణ కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ కోట వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శులలో ఒకరైన టి ఎల్ నరసింహారావుగారు ఉపన్యసించారు

ఈ కార్డు కమ్యూనిస్టు కమిటీ, ఆధ్వర్యాన జూలై 16 న తేదీన కార్మిక యువకులు ఊరేగింపు, సభ జరిపారు శ్రీ ఎస్ రామనాథంగారు (అఖిలభారత వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు) సభలో మాట్లాడారు

రంగాయిపేట కార్డులో కార్మిక యువకుల సమావేశం శ్రీ సత్యంగారి అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశంలో శ్రీ టి యల్ నరసింహారావు, ఎల్లు సాయిలుగార్లు ప్రసంగించారు

మిల్స్ కాలనీ కార్డు పౌరుల, కార్మికుల సమావేశం శ్రీ యం. వీరయ్య (జిల్లా కమ్యూనిస్టుసమితి సభ్యులు) అధ్యక్షతను జరిగింది. శ్రీ యాతుల యస్ రాజశారాయణ, యం. ఆర్. కిషన్ (అఖిలభారత వర్కర్స్ యూనియన్ ముఖ్యులు) ప్రసంగించారు.

### రామగోపాలపురం

వరంగల్ తాలూకా రామగోపాలపురం గ్రామంలో కూలి దాదులు, వ్యవసాయకూలీల సమావేశం శ్రీ రాములుగారి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో శ్రీ టి. యల్ నరసింహారావు, అడ్డగట్లు లక్ష్మయ్య (అఖిలభారత వర్కర్స్ యూనియన్ కౌన్సిల్ సభ్యులు) కేరళలో 2½ సంవత్సరాలుగా కమ్యూనిస్టు ప్రభుత్వం వ్యవసాయకూలీల కొరకు, గీత కార్మికులకొరకు, పేద కాలేజీల్లకొరకు కల్పించిన రక్షణలను, సౌకర్యాలను వివరించారు.

### సిర్పూర్ తాలూకాలో కేరళ వారోత్సవం

సిర్పూర్, జూలై 20

కేరళ రాష్ట్రంలో మధ్యకాలంలో ఎన్నికలజరపాలనే వాదాన్ని ఖండిస్తూ ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ తాలూకా కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన ఈనెల 12 నుండి 15 వరకు భట్టుపల్లి, ఇట్యాల, భీమినిగట్టుపల్లి, తంగల్లపల్లి, జగ్గయ్యపేట, తుంగెడ గ్రామాలలో ఊరేగింపులు, సభలు జరిగాయి.

సభలలో చేసిన తీర్మానాలను తెలిగ్రాములద్వారా ప్రధాని నెహ్రూకు, రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌కు పంపించారు

### జోహార్లు

జుజ్జూరు, జూలై 20

కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధికోసం తీవ్ర కృషిచేసిన శ్రీ చాదం నర్సయ్యగారు (వరసింహారావుపాలెం) ఈనెల 14 వ తేదీన అకస్మాత్తుగా మరణించారు వీరి వయస్సు 80 సంవత్సరాలు

# మండల కాంగ్రెస్ వారి దుండగాలు

### ప్రణాళికా సప్తాహం సందర్భంలో

నల్లగొండ, జూలై 16

మండలకాంగ్రెస్ అధ్యక్షుని నాయకత్వాన కొందరు గూండాలు ప్రణాళికా సప్తాహ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ పున్నా యల్లయ్యగారిని తీవ్రంగా కొట్టారు ఆయనచేతి వ్రేలికి బలమైనగాయం తగిలింది

కారాయణపురంలో ఈనెల 14 వ తేదీన పంచాయితీబోర్డు అధ్యక్షుని ప్రణాళికా సప్తాహసభ ఏర్పాటు చేయబడింది ఈసభకు కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలను ఆహ్వానించారు కారాయణపురం బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లుగూడ హాజరైనారు కమ్యూనిస్టు పార్టీ తరఫున శ్రీ పున్నా యల్లయ్యగారు ఉపన్యసించుతుండగా ఒక గుండా తప్పుత్రాగి అల్లరిచేయడం ప్రారంభించాడు యల్లయ్యగారు ఉపన్యసించి రాగానే యేసిరెడ్డి పాపిరెడ్డి, యల్లారెడ్డి, చెన్నకేశవయ్య, పబ్బు కాశయ్య వగైరా కాంగ్రెసు గుంపు వచ్చి పట్టుకొని దెబ్బలుకొట్టి చేతికడియారంలాగు తున్నారు ఆ సమయంలో ప్రజలు కలిగించుకోవడంవల్ల వదిలిపెట్టారు ఇదంతా మండలకాంగ్రెస్ అధ్యక్షుడు రమశంకర్ నాయకత్వాన జరిగింది.

తెల్లవారి యల్లయ్యగారు ఒంటరిగా బజారుకు వెళ్ళుతుండగా వైగుండా గుంపు చుట్టుముట్టింది రమశంకర్, పట్వారి వెంకట్రావు కర్రలు తెచ్చి వీరికిచ్చి వాగా దెబ్బలుకొట్టించారు. చేతివ్రేలికి బలమైన గాయంతగిలింది ఈవిషయం వెంటనే పోలీసుకు రిపోర్టు చేయబడింది. కాని ఎలాంటి చర్య తీసుకోలేదు

# కావలి - కనుపూరు కాల్వను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించాలి

## నెల్లూరు తాలూకా రైతుమహాసభ తీర్మానం

నెల్లూరు, జూలై 18

నాగార్జునసాగర్ ప్రాజెక్టును దశలుగా విభజించి, అందులో రెండవదశను కేంద్రం యింకా అంగీకరించలేనప్పుడు కావలి - కనుపూరు కాల్వను కేంద్రం నిర్మిస్తుందనటం కలలోవార్తనీ, కాబట్టి రాష్ట్రప్రభుత్వమే ఈకాల్వ నిర్మాణానికి పూనుకోవాలనీ, నెల్లూరుతాలూకా ద్వితీయ రైతుమహాసభ తీర్మానించింది

ఈమహాసభ దక్షిణ మోపూరులో జూలై 16 వ శ్రీ కాటూరి శంకరరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది

1948 లో జరిగిన మొదటి మహాసభనుండి చేసిన కృషివల్ల తాలూకా రైతుసంఘ అర్గనైజింగు కమిటీకార్యదర్శి శ్రీ జి ఎ కర్ణశాస్త్రయ్యగారు నివేదికను ప్రవేశపెట్టారు

సమావేశమునకు 12 గ్రామాలనుంచి 72 మంది ప్రతినిధులు వచ్చారు స్థానిక రైతులు ఎక్కువమంది సమావేశంలో ఆత్యుత్సాహముతో పాల్గొన్నారు. ఆర్గనైజింగుకమిటి నివేదికను చర్చించి ఆమోదించారు:

జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ కంకరయ్య, యం యల్ ఏ. గారు గత 60 ఏండ్ల నుండి ఆందోళన చేయుచున్న కనుపూరు కాల్వను పూర్తిచేసి కొనసాగించుకోనలేక పోవటము మన బలహీనత అన్నారు. రైతులందరూ సంఘములో చేరి ఉద్యమాన్ని బలపరచుకొనవలె నన్నారు

తదనంతరం ఈ క్రింది వారితో నూతన కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు

శ్రీయుతులు వానమాలసుందరరామిరెడ్డి (అధ్యక్షులు), కాటూరి చంద్రశేఖరరెడ్డి (ఉపాధ్యక్షులు), తాడల వెంకయ్య (ప్రధాన కార్యదర్శి), బిక్షదవోలు సుందరరామిరెడ్డి (సహాయ కార్యదర్శి), మరో పదిమంది సభ్యులు

ఈ క్రింది తీర్మానములు ఆమోదించినారు

• నెల్లూరు తాలూకా మెట్టప్రాంతాల్లోని రైతులు కనుపూరు కాల్వ త్రవ్వించవలసిందిగా గత 60 సంవత్సరాల నుండి ఆందోళన చేస్తున్నారు స్వతంత్రం వచ్చాక వెంటనే త్రవ్వించ బడుతుందని ప్రజలెంతో ఆశించారు నాగార్జున సాగర ప్రాజెక్టులో భాగంగా దీన్ని నిర్మించుటకు ఖోస్లా కమిటీకూడా సిఫారసు చేసింది కాని నేడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ దశకే అంగీకరించనందుకు కేంద్రము దీని నిర్మాణమును తలపెట్టుతుందనడం / దురూహ్యము ఇచ్చటి రైతాంగము కరవు బారినుండి కాపాడబడుయవస్థ దీని నిర్మాణము చాలా అవసరం. పైగా ఇచ్చటి రైతాంగము కాల్వ నిర్మాణ ఖర్చులలో కొంతభాగం భరించుటకు సిద్ధంగా ఉన్నదూ రాష్ట్రప్రభుత్వంకాలయాపన చేయుటచాలా అన్యాయము. గనక రాష్ట్రప్రభుత్వమే స్వయంగా ఈ కాల్వను నిర్మించవలసిందిగా ఈమహాసభ తీర్మానించుచున్నది

నెల్లూరుజిల్లా ప్రయోజనకారులవ్యవస్థాపకుల ప్రాజెక్టును వెంటనే నిర్మించాలి.

నాగార్జున సాగర పథకం రెండు దశలుగా విభజింపబడినదని, దాని ఎత్తును 590 నుండి 540 అడుగులకు తగ్గించదలచినట్లు వార్తలు వస్తున్నవి

ఇట్టి పరిస్థితులలో శ్రీశైలం ప్రాజెక్టును పూర్తి పెట్టడం అన్యాయం. కనుక ఖోస్లాకమిటీ సూచనల ప్రకారం ఒకే పూర్తి పథకాన్ని అంగీకరించి కనుపూరు కాల్వను పూర్తిచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము

జిల్లా బోర్డులకింద పాడియనకొన్ని రోడ్లను రిపేరీ చేయాలనీ, రు 3600 అంగరిష్ట కమిటిగా భూసంస్కరణలను చేయాలనీ, అన్నిరకముల ఖండ్రికలను, తనామములను ఎస్టేట్లుగా పరిగణించునట్లు 1956 ఎస్టేటుల్యాండు చట్టాన్ని సవరించాలనీ, మెగళ్ళపాలెం చెరువు, దక్షిణ మోపూరు చెరువు, పర్వకాల్వ, కందమూరు చెరువు పాతదలకాల్వ, మందకమూరు చెరువులోనికి కొత్త కాల్వలకు రిపేరీలు చేయాలనికూడా తీర్మానించారు

నెల్లూరు చెరువు పొడవలకాల్వ నుండి నీటిఎద్దడి సమయంలో ఎల్లంటి ముఖమాడి, సత్తోపురం వగైరా గ్రామాలరైతులు నీరుతీసుకొన్నందుకు ఎకరానికి రు 10 ల పెనాల్టీ విధించారనీ, ఇదిచాల అన్యాయమనీ, అధికోత్పత్తిప్రస్తావ్య దీన్ని రద్దుచేయాలనీ మరొక తీర్మానంలో కోరారు

కేరళ ప్రతిపక్షాల అరాచకాలను ఖండిస్తూ యింకొక తీర్మానం చేశారు. 2000 మందితో సాయంత్రం ఊరేగింపు జరుపబడింది రాత్రికి కాలుగు వేల మందితో బహిరంగసభ జరిగింది. తాలూకా రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ కాటూరి చంద్రశేఖర రెడ్డిగారు అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ తాడల వెంకయ్యగారు తీర్మానములను వివరించారు తర్వాత జిల్లా రైతుసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ జి ఎ. కర్ణశాస్త్రయ్య, శ్రీ బస్వారెడ్డి కంకరయ్య ఎం ఎల్ ఏ గార్లు కేరళ పరిస్థితులపై మాట్లాడారు

శ్రీ దశరథరామిరెడ్డిగారు, వివరాలిచ్చి అనేకవిధాల తోడ్పడిన దక్షిణ మోపూరు, ఎలంటి, కందమూరు ప్రజానీకానికి కృతజ్ఞతాభివందనములు తెలిపారు.

తర్వాత పాలకొల్లు బాలికల దళంచే "పల్లాటి యుద్ధం", "పూర్ణమ్మ" అను కథలు చెప్పబడినవి

### వరంగల్

శ్రీ అనుపం కొమరయ్యగారు ప్రజల్ గుమస్తాల ఫెడరేషన్ కార్యదర్శిగానూ, అఖిలభారత మిల్లు కార్మిక సంఘ సహాయ కార్యదర్శిగానూ ఎన్నికైనందున, వారి గౌరవార్థం వరంగల్‌లో ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు సమావేశ సభ జరిపారు

శ్రీ బాలేశ్వర్ దయాల్ అధ్యక్షతను సోషలిస్టుపార్టీ పార్లమెంటరీబోర్డు ఏర్పడింది

# సహకార పద్ధతిపై తుమ్మపాల చక్కెర ఫ్యాక్టరీ

### నడపాలని ప్రయత్నాలు

అనకాపల్లి, జూలై 18

అనకాపల్లి తాలూకా తుమ్మపాల చక్కెర ఫ్యాక్టరీని యజమానుల తరలించుటకు చేసిన ప్రయత్నం విఫలమైంది ప్రభుత్వం సహకార సంస్థగా దాన్ని నడిపించుటకు కాంగ్రెసు, కమ్యూనిస్టు, డెమొక్రాటిక్ పార్టీల ఆధ్వర్యాన సంఘం ఏర్పడి షేర్లు వసూలు చేసింది 10,000 షేర్లకుగాను 15 రోజుల్లో 11000 షేర్ల వసూలు అయ్యాయి; ఇంకా కొనుటకు వచ్చిన వారు తిరిగి వెళ్ళిపోయారు

ఇప్పుడు ఫ్యాక్టరీవారితో చేరం జరుగుచున్నది 30 లక్షలు 38 లక్షల మధ్యధరకాలాని ఫ్యాక్టరీవారు కోరుచున్నట్లు తెలుస్తున్నది

### ఔత్సాహిక నటులకు ప్రాథమిక పాఠశాల

విజయవాడ, జూలై 20

ఔత్సాహిక నటులకు, వ్యక్తులకు తగు శిక్షణ నిచ్చి, నటన, ప్రదర్శనల స్థాయిని పెంపొందించేటందుకుగాను ఆరు మాసాలపాటు ఒక ప్రాథమిక పాఠశాలను నిర్వహించాలని విజయవాడ మండల నాట్యసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశంలో తీర్మానించారు సమావేశానికి శ్రీ చెన్నపాటి రామకోటయ్యగారు అధ్యక్షత వహించారు

ఉత్తమ చలన చిత్రాలు, నాటకాలు ప్రదర్శించి సంఘ నిధి సేకరించాలని నిశ్చయించారు

విజయవాడలో రిహార్సల్సు కుదుటు, ఓపెన్ ఏర్ థియేటరు, థియేటర్ వర్కుషాపు నిర్మించడానికి స్థల నిర్దేశం చేయాలని తీర్మానించారు

### ఉత్తరావల్లి యువజన సంఘ నిర్మాణం

బొబ్బిలి, జూలై 17

బొబ్బిలి తాలూకా, ఉత్తరావల్లి గ్రామంలో యీ నెల 15 వ 800 మంది పెద్దలు, పిన్నలు కలసి వ్యాయాము శాలలో ఊరేగింపులో యువజన సంఘ ఆఫీసుబద్దకు చేరుకున్నారు అక్కడ యువజన సంఘం జెండాను గ్రామ పంచాయితీ అధ్యక్షులు శ్రీ మండల అప్పలనాయుడుగారు ప్రతిష్ఠించారు, తరువాత స్థానిక కాంగ్రెస్ కార్యకర్త శ్రీ కె. బుచ్చి వెంకటరావు, శ్రీ మండల పారన్నాయుడు, శ్రీ మండల అప్పలనాయుడు గార్లు, బోర్డు హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ జి విజగన్నాథంగారు, యువజన సంఘం అభివృద్ధి అయి, గ్రామజీవితాన్ని బాగు చేసినవాడు కమ అందదండ అంటూ యున్నారు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ ఎం భుజంగరావుగారు కూడా మాట్లాడారు

తర్వాత క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

అధ్యక్షులు శ్రీ కావిలిపల్లి సత్యనారాయణ నాయుడు, కార్యదర్శి శ్రీ చింతలపాటి సూర్యనారాయణరాజు, కోశాధికారి శ్రీ కామి లక్ష్మీనారాయణగార్లు, ఇంకొక ఆరుగురు సభ్యులు

ఉత్తరావల్లి చుట్టుపట్ల గ్రామాలకు కూడలిగనుక ఇక్కడ ఒక గ్రామ ఆసుపత్రిని స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

### ఆంధ్రలో త్వరలోనే మరొక వైద్య కళాశాలను స్థాపించగలమని ఓంగోలులో ఆంధ్ర విద్యామంత్రి

తెలిపారు.

# లేఖలు

### చేనేత రిబేటు

### సహకారేతర రంగం

ఆర్యా,

ఇటీవల తమరు ప్రాసిన రెండు సంపాదకీయాలలోను 5-7-59 నేదీ వ్యాసంలోను రిబేటు తగ్గింపును గురించే ముఖ్యంగా ప్రస్తావించారు బట్టల మిల్లులవారికి, చేనేత పరిశ్రమకు వస్త్రయికాబడుతున్న నూలు ధరలను సమన్వయపరచడానికే రిబేటు యిస్తున్నట్లయితే ఈ రిబేటు ఒక్క చేనేత సహకార సంఘాలకే పరిమితంచేస్తే అశేష చేనేత ప్రజానీకానికి యీ రిబేటువల్ల సహాయం లేదనే చెప్పాలి

ప్రస్తుత పరిస్థితుల్లో చేనేత నేస్తూ అన్నీ ఒక్కసారిగా సహకారసంఘాల్లో చేరగలవా? (సహకార సంఘాల్లోలేని వారికి యీ రిబేటువల్ల కలిగే లాభ మేమిటి? అయితే సహకార సంఘాలకు మాస్టరు వీవర్లకు ఒకే విధమయిన మార్కెటువున్నపుడు సహకార సంఘాలలో పనిచేసేవారికి ప్రోత్సాహమివ్వడం చాలా కష్టమయిన పని. అందువల్ల చేనేత సహకార సంఘాల్లో వున్న వారికి ప్రభుత్వ సహాయం ప్రత్యేకించి వుండవలసిందే: దానిని ఎవరూ కాదనరు కాని సహకారేతర రంగంలోవున్న చేనేత ప్రజానీకానికి ప్రభుత్వసహాయం అందే మార్గమేలా గన్నదే మన ముందున్న ప్రశ్న

మొత్తం రెండురంగాలు (సహకార-సహకారేతర) సమన్వయంగా అభివృద్ధి చెందాలంటే గత సమరంభంలో మంగళగిరిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ చేనేత సదస్సులో తీర్మానించబడిన "స్టేటు బ్రేడు" ఒక్కటే చక్కటి మార్గంగా కనిపిస్తుంది.

ఈ నాడు చేనేత పరిశ్రమలో బట్టల నిల్వలు పెరిగిపోతున్నాయి. ఎంత రిబేటు యిచ్చినా యీ నిల్వలు తరగవు కాబట్టి ప్రభుత్వమే చేనేత పరిశ్రమలో తయారయిన బట్టను కొనేలా చూడాలి అట్లని ప్రస్తుత మిస్తున్న రిబేటును తగ్గించడం ఏమాత్రం న్యాయంగా కనపించదు

అంతకుముందుచేత రిబేటు చేనేత పరిశ్రమనుఉద్ధరిస్తుందనుకోవడం చాలా పొరపాటు.

చేనేత పరిశ్రమకు దాపురించిన దుస్థితిని పోగొట్టగల "స్టేటు బ్రేడు" నినాదంపైనే మనం చేనేత ప్రజానీకాన్నంతటినీ ఏకంచేసి వుద్యమాన్ని నడపగలం. కాని "స్టేటు బ్రేడు" ప్రాముఖ్యతను వివరిస్తూ అటు ప్రభుత్వాన్ని, ఇటు చేనేతవారిని కదలించవలసివుంది.

పడిశా నరసింహులు, అధ్యక్షులు, కడపజిల్లా చేనేతసంఘం, కొనారెడ్డిపల్లె


### కావలెను

ఆకర్షణీయమైన నమూనాలతో ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు మంచిమిషన్‌పై ఏజెంట్లు కావలెను 25 వ పైస్టాంపుతో వ్రాయండి

Ajanta Art Calendar Mfg-Co
P B No 255 MADRAS - 1


# వెనుకబడిన జాతులవారికి విద్యాసౌకర్యాలు: మరొక రేండ్లుపొడిగించాలని అభ్యర్థన

ఏలూరు, జూలై 18

"వృత్తి కళాశాలల్లో అర్హతనుబట్టి విద్యార్థులకు ప్రవేశముండాలనీ; ఆది ఆంధ్ర, వెనుకబడిన జాతులకు యిస్తున్న స్కాలర్ షిప్పులను మరొక పదేండ్లు పొడిగించాలనీ పశ్చిమ గోదావరిజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం తీర్మానించింది

ఈ సమావేశము శ్రీ ఎస్. యస్ రాజుగారి అధ్యక్షతను జూలై 12 వ జరిగింది జిల్లాలో మూడుకళాశాలలుండి, వివిధ హైస్కూళ్ళనుండి సుమ

# కేంద్రప్రభుత్వజోక్యంఅర్థించిన ముగ్గురు న్యాయవాదులు

## కేరళ న్యాయవాదులకు ప్రాతినిధ్యం వహించరని ఖండన

[ విశాలాంధ్ర విలేఖరి ]

తిరువనంతపురం, జూలై 20

"కేరళ న్యాయవాదుల ప్రతినిధులమని చెప్పుకొంటూ శ్రీ ధయకడ్ సుబ్రహ్మణ్య అయ్యర్, మరో యిద్దరు న్యాయవాదులు రాష్ట్రపతిని కలుసుకొనే నిమిత్తం నిన్న ఢిల్లీ వెళ్ళారు వాస్తవానికి వీరు కేరళ న్యాయవాదులకు ప్రాతినిధ్యం వహించక పోవడమేకాదు, రాష్ట్ర న్యాయవాదుల తరఫున మాట్లాడానికికూడా వీరికి హక్కులేదు" అని తిరువనంతపురం న్యాయవాదులు నేడు రాష్ట్రపతికి ఒక తంతి పంపించారు

న్యాయవాదుల ప్రతినిధివర్గం పేరులో ఈముగ్గురు న్యాయవాదులూ రాష్ట్రపతిని కలుసుకొని కేరళలో కేంద్రం జోక్యం కల్పించుకోవాలని కోరారు కేంద్ర జోక్యంకల్పించుకుని కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని కోరుతూంటున్న తమ మిత్ర పార్టీలు ఈ పన్నుగడ పన్నాయి ఈ ముగ్గురు న్యాయవాదుల (క్రియ కృషులు సుబ్రహ్మణ్య అయ్యర్, టి థామస్, పి అబ్రహాం) ప్రవర్తనను రాష్ట్రంలో అనేకమంది న్యాయవాదులు నిరసిస్తున్నారు

కేరళలో కేంద్రజోక్యం చేసుకోరాదని కోరుతూ తిరువనంతపురంలోని న్యాయవాదులు త్వరలో నే తమ అభిప్రాయాలను తెలుపుతూ రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్‌కు ఒక మెమొరాండాన్ని సమర్పించనున్నారు

ఈ సుబ్రహ్మణ్య అయ్యర్ తిరువాన్కూర్ - కొచ్చిన్ మాజీ అడ్వకేటు జనరల్‌గా వున్నప్పుడు కాథలిక్కు-చర్చి లాంటి స్వార్థపరవర్గాల తరఫున పని చేశాడు ప్రస్తుత, ప్రభుత్వం రూపొందించిన కౌలుబిల్లులకు వ్యతిరేకంగా చర్చితరఫున రాష్ట్రపతి వద్ద రాయబారం నెరపాడు

శ్రీ అయ్యర్ చరిత్రను సంబంధించినంతమేరకు విశ్వసనీయమేకూడా వుంది

ఈయన గత రెండున్నర సంవత్సరాలలోనూ రెండుసందర్భాలలో కమ్యూనిస్టుపార్టీవారిని కలుసుకుని తనకు ఏదోవిధంగా పార్టీపట్లతో రాజ్యసభకు పదవులనిండిగా ప్రార్థించడ్డాడు. కాని శ్రీ అయ్యర్ గతచరిత్ర తెలిసిన కమ్యూనిస్టుపార్టీ అందుకు అంగీకరించలేదు.




# ప్రత్యక్ష చర్యలకు పూనుకోవలదు

## కేరళలోని తనపార్టీశాఖలకు అఖిలభారత సోషలిస్టుపార్టీ ఆదేశం

హైదరాబాద్, జూలై 20

ఇంతకుముందు నిర్ణయించుకొన్నట్లు జూలై 22 వ తేదీనుండి కేరళలో ప్రత్యక్ష చర్యలకు పూనుకోవలదని అఖిలభారత సోషలిస్టుపార్టీ (లోహియా) తన కేరళ శాఖను ఆదేశించింది

అయితే 1960 లో పోరాటం తీసుకొనిరావడానికి ఇప్పటినుండి సన్నాహాలు చేయాలనిమాత్రం కోరింది (వి వి)

# మధ్యలోకి ఎన్నికలు

## ప్రజాతంత్రవిరుద్ధం

### ద్రవిడమున్నేత్రకజగం కార్యవర్గ తీర్మానం

మద్రాసు, జూలై 19

ద్రవిడ మున్నేత్రకజగం కార్యవర్గం గత శనాదురోజులుగా మాయవరంలో సమావేశమై కేరళలో చట్టబద్ధంగా ఎన్నికైన కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నడుస్తున్న ప్రభుత్వంపై పొంగుతున్న రాజ్యాంగ విరుద్ధమైన ఆందోళనను ఖండిస్తూ ఒక తీర్మానం చేసింది

ఆ తీర్మానంలో ఇలా వుంది

కాంగ్రెసు, తదితర మతతత్వ సంస్థల నాయకత్వాన కేరళలో సాగుతున్న ప్రజాతంత్ర విరుద్ధమైన ఆందోళనను ద్రవిడ మున్నేత్రకజగం తీవ్రంగా ఖండిస్తోంది అక్కడి ప్రభుత్వాన్ని ప్రజలు ప్రజాతంత్ర పద్ధతుల్లో ఎన్నుకొన్నారు అయినప్పటికీ రాజ్యాంగంలో గ్యారంటీ చేయబడిన విధంగా ఆ ప్రభుత్వం కాపనభతో మెజారిటీ వున్నంతవరకూ అయిదేండ్ల పాటు పరిపాలనను సాగించేహక్కున్నది

మధ్యలో ఎన్నికలు జరపటానికి అంగీకరిస్తే ఆందోళనను నిలిపివేయిస్తామన్న కాంగ్రెసు నాయకత్వ ధోరణి ప్రజాస్వామ్యానికి పూర్తిగా విరుద్ధంగా వుంది. మధ్యలో తిరిగి ఎన్నికలు జరపాలన్న సూచన ప్రజాస్వామ్యాన్ని వమ్ము చేస్తుంది

ఇటీవల సంఘటనలవలన ప్రజలకు ప్రజాస్వామికంమీద విశ్వాసం సడలుతున్నది అందువలన కాంగ్రెసుతదితర పార్టీలు వెంటనే తమ ఆందోళనను ఎలాంటి మరకులు లేకుండా ఉపసంహరించుకొని ప్రజల్లో ప్రజాస్వామ్యంమీద విశ్వాసం కలుగజేయమని కోరుతున్నాం, అని కార్యవర్గం తీర్మానించింది

# లఘు పరిశ్రమల ఉత్పత్తి పథకాలు

## భారీపరిశ్రమల పథకాలతో లీనంచేయాలని రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నర్ సూచన

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, జూలై 20

లఘుపరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తి పథకాలను భారీపరిశ్రమల పథకాలతో సమన్వయం చేయడం అవసరమని భారత రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నర్ శ్రీ బి వెంకటప్పయ్యగారు యిక్కడ చెప్పారు

గత నాలుగు రోజులుగా "భారతదేశంలో లఘు పరిశ్రమల ఆర్థిక వనర్లు" అన్న అంశంపై ఏర్పాటైన సదస్సులో ప్రసంగిస్తూ వీరిలా తెలిపారు ఈ సదస్సును భారత రిజర్వు బ్యాంకువారు ఏర్పాటు చేశారు సదస్సును ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభించారు

భారతదేశం నలుమూలలనుండి బ్యాంకులు, లఘు పరిశ్రమలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సాంకేతిక సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరైనారు

శ్రద్ధతో పనిచేస్తూ శ్రీ వెంకటప్పయ్యగారు, లఘు పరిశ్రమలను గూర్చి సుదీర్ఘంగా ఆలోచించి సరైన నిర్ణయాలకు రావలసిన సమయం వచ్చిందన్నారు లఘు పరిశ్రమలకు తగినంత ఆర్థిక స్తోమత లేకపోవడం నేడు ప్రధానసమస్యగా వుందన్నారు ఈ విషయంలో ఈ పరిశ్రమ చాలా యిబ్బందులనే ఎదుర్కొంటలనీ పస్తోందన్నారు ఇబ్బందులకు తగిన ప్రతిఫలం ముట్టడంలేదన్నారు

ఈ సందర్భంలో ఆయన లఘు పరిశ్రమల అభివృద్ధి నిమిత్తం రిజర్వు బ్యాంకువారు, ప్రభుత్వమూ తీసుకున్న చర్యలను జ్ఞప్తికి తెచ్చారు ఈ పరిశ్రమలు ఎంతగానో అభివృద్ధి చేయవలసిన అవసరం వుందన్నారు ఈ సమస్యపై సదస్సు చర్చలజరిపి ఒక పరిష్కార మార్గాన్ని సూచించడం అవసరమని ఆయన కోరారు

లఘుపరిశ్రమలనిమిత్తం తయారుచేసే ఉత్పత్తి పథకాలను భారీపరిశ్రమల ఉత్పత్తి పథకాలతో కలిపివేయాలసిన అవసరంవుంది. అలాచేస్తే లఘుపరిశ్రమలద్వారా జరిగే అమ్మకంతో వచ్చే కడియదుకులను తొలగించుకోవచ్చునన్నారు

శ్రీ వెంకటప్పయ్యగారు మరో సూచనకూడా చేశారు

అభివృద్ధిలోకి రాగల పరిశ్రమల నిర్వహణా సామర్థ్యాన్ని పెంపు చేసేందుకు కొన్ని పద్ధతులను రూపొందించుకోవడంకూడా అవసరం మరోవిధంగా చెప్పాలంటే, పరిశ్రమల అభివృద్ధి అవకాశాలను గణనలోకి తీసుకోకుండా ఎక్కడపడితే అక్కడ లఘుపరిశ్రమలను నెలకొల్పే పద్ధతికి స్వస్తి చెప్పడం అవసరం

"ఇకపోతే లఘుపరిశ్రమలకు పెట్టుబడి సరుకూర్చుకోగలమా అలోచించాలి తద్వారా వాటి పరమితి శక్తి స్తోమతులు పెరిగేటట్లు చూడాలి"

తర్వాత ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ, కొద్ది లక్షల రూపాయలు పెట్టుబడిపెట్టి, పరిశ్రమలను స్థాపించగల స్తోమతుగల వ్యక్తులు ఆంధ్రప్రదేశ్‌లో లేకపోతే దన్నారు అయితే సాంకేతిక పరిజ్ఞానం కలవారు మాత్రం చాలకొరతగా వున్నారన్నారు. భారీ పరిశ్రమలు నెలకొల్పకోవలసిన అవసరం ఎంతవున్నా, నిరుద్యోగ సమస్యను తీర్చడంలో లఘుపరిశ్రమలు కొంతవరకు సాయపడతాయని ఆయన అన్నారు ప్రజలకు పరిశ్రమలంటే ఉత్సాహం కలిగించే లఘుపరిశ్రమల నిర్మాణాన్నే తానెక్కువగా అభిలషిస్తానన్నారు.

సదస్సు మంచి సూచనలు చేయగలదని ఆశిస్తూ, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడే సూచనలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం తప్పక అంగీకరిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు

సదస్సు రాబోవురెండురోజులలోను రెండు గ్రూపులక్రింద విడిపోయి, జూలై 22 న జరిగే బహిరంగ సమావేశానికి వేర్వేరుగా నివేదికల నందిస్తుంది 28 వ తేదీలో సదస్సు చర్చలు పూర్తవుతాయి

# భారత - చైనా మిత్ర మండలి ఆంధ్రశాఖ

## హైదరాబాద్‌లో సమావేశం

హైదరాబాద్, జూలై 19

భారత-చైనా మిత్రమండలి ఆంధ్ర హైదరాబాద్ శాఖల ప్రతినిధులు నేడిక్కడ సమావేశమయ్యారు సమావేశానికి ఆంధ్రప్రాంతాన్నుండి శ్రీయుతులు టి లక్ష్మీనారాయణ రెడ్డి, పొన్నం వీరరాఘవయ్య, నందూరి ప్రసాదరావు తదితరులూ, తెలంగాణా ప్రాంతంనుండి శ్రీయుతులు కె వి రఘునాథరెడ్డి, జి హనుమంతరావు, శ్రీనివాసలహోతి, రాచి సుబ్బారావు తదితరులూ హాజరయ్యారు

రెండు శాఖలనూ కలిపి, ఆంధ్రప్రదేశ్ శాఖగా నిర్మించాలని సమావేశంలో నిర్ణయించారు నవంబరులోగాని డిసెంబరులోగాని భారతచైనా మిత్రమండలి ఆంధ్ర ప్రదేశ్ శాఖ మహాసభను జరపాలని నిర్ణయించారు ఇందుకు అవసరమైన సన్నాహాలను జరిపేందుకుగాను శ్రీయుతులు పొన్నం వీరరాఘవయ్య, కె వి రఘునాథరెడ్డి, జి హనుమంతరావు, శ్రీనివాసలహోతి గార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించాయి.

అప్పటివరకూ పనిచేసేందుకు ఒక అడ్‌హాక్ కమిటీని నియమించారు ఈ కమిటీకి శ్రీ రఘునాథరెడ్డిగారు కన్వీనర్‌గా వుంటారు కమిటీలో శ్రీయుతులు జక్కమూర్య, హిరాలాల్ కాస్రే, హాస్సన్ సాహిది, డాక్టర్ యస్ కె మూర్తి, టి లక్ష్మీనారాయణరెడ్డి, పొన్నం వీరరాఘవయ్య, డాక్టర్ డి రాజశేఖరరావు నందూరి, ప్రసాదరావుగార్లున్నారు ఇంకా ఇతర సభ్యులను కమిటీలోకి కో ఆప్ట్ చేసుకోవడానికి వీరికి అధికారం యివ్వబడింది

అక్టోబరులో జిల్లా సదస్సులు జరిపి జిల్లా శాఖలను ఏర్పాటు చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించబడింది

# క్రికెట్టు

లండన్, జూలై 21

భారత క్రికెట్టు జట్టుకూ, మిడిల్ సెక్సుకూ జరుగుతున్న పోటీలో మిడిల్ సెక్సు జట్టు మొదటి దఫా బ్యాటింగ్‌లో 217 పరుగులుచేసింది రెండవ దఫా బ్యాటింగ్‌లో 4 వికెట్లు నష్టానికి 127 పరుగులు చేసింది భారత జట్టు మొదటి దఫా బ్యాటింగ్‌లో 373 పరుగులు చేసింది ఈ పోటీలో భారత జట్టు చెడ్డ అవకాశాలున్నాయి

# హైద్రాబాద్ విశేషాలు

## మత సంబంధమైన సభలపై నిషేధం

హైద్రాబాద్, జూలై 21

స్థానిక పెస్లీచర్చి ఆవరణలో సభలు, ఊరేగింపులు జరుపరాదని నిషేధించుతూ నగర పోలీసు కమిషనర్ నేడు ఉత్తర్వు జారీచేశారు ఈ ఉత్తర్వులు ఒక వారం రోజుల పాటు అమలులోఉంటాయి సాధుశీలఫకీరు చర్చ ఆవరణలోమత ప్రచారంచేయడం, అందుకు ఆర్యసమాజంవారు వ్యతిరేకించడంతో సంఘర్షణలు జరిగే పరిస్థితి ఏర్పడిందరీ అందుచేత ఈ ఉత్తర్వు జారీచేశామనీ అధికారులు తెలియచేశారు. అయితే పెస్లీ చర్చిలో మామూలుగా క్రైస్తవులు ఆదివారం ప్రార్థనలు జరుపుకోవచ్చు

# కేరళ వారోత్సవాలు

(1 వ పేజీ తరువాయి)

కేరళ పరిస్థితులపైన, గ్రామసమస్యలపైన ఉపన్యసించారు కేరళలో కేంద్రజోక్యం చేసుకోరాదని ప్రధాని నెహ్రూను కోరుతూ సభలో తీర్మానించారు

చిలకలూరిపేట ఫిర్కా కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సమావేశంలోకూడా ప్రత్యేకంగా తీర్మానించారు శ్రీ కరణం రంగారావుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు 70 మంది హాజరయ్యారు తాలూకా సమితి కార్యదర్శి శ్రీ పెడపల్లి శ్రీరాములు గారు జాతీయసమితి తీర్మానాన్ని వివరించారు

పేలూరు, మానుకొండవారిపాలెం, యడ్లపాడు మున్నగు వివిధ గ్రామాల నుండి 100 కార్డులు వ్రాశారు

# నెహ్రూ పర్యటన సందర్భంలో ఏర్పాటు చేయబడిన సభలు రద్దు

హైద్రాబాద్, జూలై 20

ప్రధాని నెహ్రూ ఆంధ్రదేశ పర్యటన సందర్భంలో వివిధప్రదేశాల్లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ యాజమాన్యాన ఏర్పాటు చేయబడిన బహిరంగసభలన్నింటిని రద్దుచేసినట్లు నేడిక్కడ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డిగారు ప్రకటించారు

అస్వస్థత కారణంగా ప్రధానమంత్రి పర్యటన కార్యక్రమం రద్దు అయిన విషయం పాఠకులకు విదితమే

బొంబాయిలో ఒక వీధికి హంగరీ విద్రోహి ఇమ్రీనాగు పేరు పెట్టాలన్న తీర్మానాన్ని నిరాకరిస్తూ లోగడ బొంబాయి మేయరు ఇచ్చిన రూలింగ్‌పై సిటీమజిస్ట్రేటు బొంబాయి హైకోర్టు అడ్మిట్ చేసుకుంది


## వధువు కావలెను

వరుడు (27) సెంట్రల్ గవర్నమెంటులో ఉద్యోగం నెల వేతనం రు 600/ నక్షత్రం నుండు 18 20 సంజలు వధువుకు మంచి కుటుంబము నకు చెందిన తగు కన్య కావలెను

యస్ కె మూర్తి, డి ఎ ఇ
జాదుగుడామైన్స్ P o
సింగ్‌భమ్ బీహార్ (వయా) జంషెడ్‌పూర్




# అతి సురక్షితంగా మోటార్ నడుపుట

## ఏ శీతోష్ణస్థితిలోనైనా, ఏ రోడ్డుమీదైనా సరే జారిపోని - పట్టు, దీనికితోడు రూఢిగా బ్రేక్ పడుట

గ్రామాల రోడ్లమీద అప్రమాదకరమైన వాంపులు పట్టణంలో ప్రయాణమందు మీకు అకస్మాత్తుగా తటస్థించే ఊహింపరాని తడి మరియు జారుడు స్థలములు - వర్షాకాలము వీటిని అస్పష్టమైన దృష్టివంటి - ఇంకా, అవధులను గలిగించును. ఇట్టి సమయాలందే నిజంగా మీకు రూఢిగా నిరాటంకమైన బ్రేక్ పడుటయున్ను, జారిపోని పట్టున్ను కావలెను ఫైర్‌స్టోన్ మాత్రమే ఈ రెండింటినీ మీకు సమకూర్చగలదు ఫైర్‌స్టోన్ న్యూడీల్స్ ఛాంపియన్ ట్రెడ్లను, ఫైర్‌స్టోన్ వైర్ బ్యాక్డ్ బ్రేక్ లైనింగ్‌ను ఉపయోగించండి ఇవి, ఏ రోడ్డుమీదనైనా, ఏ శీతోష్ణస్థితిలోనైనా అతి సురక్షితంగా మోటార్‌ను నడిపే నిమిత్తం రూపొందించబడి ఇంజనీరింగ్ నేర్పుతో నిర్మించబడిన ఉత్పత్తులు

ఒకటి కొకటి అనుకూలత కోసం నిర్మించబడినవి.




**Firestone**
ఫైర్‌స్టోన్
న్యూ డీల్స్ ఛాంపియన్
ట్యూబ్ రహితము లేక ట్యూబ్ సహితము

**Firestone**
ఫైర్‌స్టోన్
వైర్-బ్యాక్డ్
బ్రేక్ లైనింగ్

B 61

మంచి ఆరోగ్యమునందు ప్రీతిగలవారు, ఎల్లప్పుడూ
లైఫ్‌బాయ్‌తో స్నానముచేయుదురు

గృహమందు వివసంవియుండే వారందరూ ఎల్లలుగాని పెద్దవారు గాని మనోల్లాసంగా వుండునదే నిజంగా ఆనందయుతమైన గృహము ఆరోగ్యవంతుల నుండియే మనోల్లాసము చెలువరుగు ఎటువైనా మురికి ఆరోగ్యానికి విడువనిప్రమాదము మనమెంత జాగ్రత్తగా మన్నప్పటికీ మురికిలేని తప్పించుకోలేము మురికిలో వాంతికారక క్రిములుండును లైఫ్‌బాయ్ సబ్బు మురికియందలి అక్రములను కడిగివేసి మీ ఆరోగ్యమును కాపాడును

ప్రతిరోజూ లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానముచేసి మురికిలోని క్రిముల బారినుండి మీ ఆరోగ్యమును కాపాడుకోండి అధిక మిమ్ములను ఎంతోహాయిగా నుంచును!

L/F 3 X32 TL బొంబాయిలోని హిందుస్థాన్ లీవర్ లి వారిచే తయారు చేయబడినది


# వ్యవసాయోత్పత్తిని పెంపు చేయటం అత్యవసరం

## ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి ప్రసంగం

మైసూరు, జూలై 20

"వ్యవసాయదాయం పెరుగకపోతే, జాతీయాదాన్ని పెంచడం ఎంత మాత్రమూ సాధ్యంకాదు అలాగే ఉత్పత్తి పెరుగకపోయినా దేశంలో మనం ఆశించే సాంఘిక మార్పులను గొనిరావడమూ సాధ్యంకాదు" అని భారత ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వి టి. కృష్ణమాచారి నేడిక్కడ అన్నారు

మైసూర్ ప్రభుత్వ భవనంలో ఏర్పాటైన డిప్యూటీ కమిషనర్లసమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీకృష్ణమాచారి పైవిధంగా చెప్పారు

ఆయన యింకా ఈ క్రింది విషయాన్ని తెలిపారు "వ్యవసాయోత్పత్తిని పెంచాలన్నచో ప్రజలు మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా అందుబాటులో వుండే నీటి భాగములను పూర్తిగా వినియోగించుకోవాలి ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపైనా, వ్యక్తిగత సాగుదార్లపైనా కొన్ని బాధ్యతలను విధిస్తూ ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించాలి అని కూడా కృష్ణమాచారి అన్నారు

# రష్యాను గురించి హుమయూన్ కబీర్ ప్రశంస

మాస్కో, జూలై 18

"సోవియట్ యూనియన్ రాజధాని మాస్కోలో నేను జరిపిన పర్యటన నన్ను చాల ముగ్ధుణ్ణి చేసింది" అని భారత సాంస్కృతిక మంత్రి హుమయూన్ కబీర్ నేడు 'ఇజ్వెస్తియా' విలేఖరితో ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు

ఆయన ఇంకా ఇలా చెప్పారు

గత నాలుగు సంవత్సరాల్లోనూ ఇక్కడ చాల పెద్దమార్పులు జరిగాయి ప్రజలు సంతృప్తిగా వున్నట్లు చూచాను తాము సాధించిన విజయాలపట్ల బ్రహ్మాండమైన ఉత్సాహం కూడా వారిలో నేను చూశాను

ఉద్యోగులలోనూ, శాస్త్రజ్ఞులతోనే గాక, మామూలు మాస్కో పౌరులతో కూడా నేను సంభాషణలు సాగించాను పౌరందరూ భారతీయుల పట్ల అసాధారణమైన ఆతిథ్యభావమూ, అత్యంత స్నేహభావమూ, కాంతి కాంక్షా ప్రదర్శించారు, అని కబీర్ అన్నారు.

హైద్రాబాద్, జూలై 20

తిరుపతి కొండపై ప్రత్యేకంగా ఒక టెలిగ్రాఫ్ కార్యాలయాన్ని నెలకొల్పారు అందువలన దేవాలయంపట్ల వున్న భక్తికి టెలిగ్రాములు పంపుకొంటారు "తిరుపతి" అని కాకుండా "తిరుమలై హిల్స్" అని టెలిగ్రామ్ యివ్వాలని తంతి తపాలా శాఖ వారు తెలుపుతున్నారు